సూక్తులు

# వినయాంజలి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org | Mobile App: Free Gurukul | email: support@freegurukul.org

Facebook: www.facebook.com/freegurukul | Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# వినయాంజలి



808.88
DUR

కూర్పు :

పి. దుర్గారావు, యం.ఓ.యల్.

# వినయ వాక్యము

ఇంతకు పూర్వము విజయ మంగళము, ఆనంద మంగళ మను భక్తి గీతములతో కూడిన గ్రంథములను ప్రచురించితిని. అదేవిధముగా భక్తి భావనతో వినయోక్తులతో చిన్న పుస్తకమును వెలువరింప యత్నించితిని. తత్ఫలితమే యీ వినయాంజలి.

ఇందలి వినయోక్తులు చాలవఱకు మధుర భక్తితోడను, కృష్ణభక్తితోడను కూడినవి. ఇందలి భావములన్నియు నావని చెప్పుటకు వీలులేదు. మీరాబాయి సరోజినీదేవి, రవీంద్రుడు మున్నగు మహనీయుల దివ్యసూక్తులు చదువుటవలన హృదయమున మొలకలెత్తినవి కొన్ని-వాని సాంగత్యముచే స్వయముగా క్రొత్తగా మొలకలెత్తినవి మఱికొన్ని-వాని సంపూర్ణ వికాసమే యీ వినయాంజలి.

ఇందలి వినయోక్తులు రసహృదయులను ఏమాత్రము స్పందింపజేసినను, నా యత్నము సఫలమయినదిగా భావించుకొందును.

—రచయిత

# వినయాంజలి

ప్రభూ! నిర్మలమైన నీటి కొలనులో రాతిని విసిరినట్లయితే కొద్దిసేపు మాత్రమే తరంగాలు కదలాడి ఆగిపోతూవుంటాయి. కాని నీవు నా హృదయమనే సరస్సులో నీమురళీ ధ్వనులతో అహర్నిశలు తరంగాలు రేపుతున్నావు. మరి నా కన్నుల కగపడ వెందుకని? నన్ను నీలో జేర్చుకొన వెందుకని?

## 2

స్వామీ! పక్షి నీలాకాశంలో నెగురునంత సేపు ఎగిరి విశ్రాంతి తీసుకుంటుంది. లేడిపరుగు లెత్తునంత వఱకు పరుగులెత్తి తుదకు పచ్చిక బయళ్ళమీద విశ్రమిస్తుంది. కాని నీకోసం అనుక్షణం ఆకాశంలో విహరిస్తున్నాను. అడవులు, కొండలు, నదీనదాలు, చెట్లు, పుట్టలు వెదుకుతున్నాను. నామీద నీకు దయరాదెందుచేత? నేను నీపై నిరాశ చెంది విశ్రమింపను ఎందుకని?

## 3

ప్రభూ! ఈ మధుమాసంలో ప్రకృతి నూతన వికాసము పొందినట్లే నా మనస్సుగూడ నవభావన సుందరమవుతున్నది. ఈ మార్పు, చైతన్యం ప్రకృతినంతా నీ దివ్య సుందరమూర్తి వ్యాపించినందువలన నేనని భావిస్తాను. నేను, నా మనస్సుగూడ ప్రకృతిలో ఒక భాగమేగదా! అందుకే

నా మనస్సుగూడ ఈ సుందర మధుమాసంలో ప్రకృతితో పాటు పాలుపంచుకుంటున్నది.

## 4

ఓ ప్రభూ! నా హృదయం నీకోసం పరితపిస్తున్నది. పెదవులు నన్నని రాగముతో నిన్ను పిలుస్తూన్నవి. కన్నులు నిన్ను జూడాలని కాంక్షిస్తూ, నింగిని, పుడమిని, దిక్కులను, దిశలను రెప్పలు ప్రాల్పక జూస్తున్నవి. నేను పుట్టినప్పటి నుండి నీ పూజలు జేస్తున్నాను. కాని నా కోరిక మన్నించుట లేదు— నా హృదయ తరంగాలు నీ పాదపద్మములను జేరుట లేదు— ఇందుకు కారణము నాభక్తిలో ఏదో లోపమున్నది. ఏదో మలినమువుంది. అందుకే ఈ విధంగా తిరస్కరిస్తున్నావు! అందుకే ఈ విధంగా నిరాకరిస్తున్నావు.

## 5

భూమాత వరుణదేవుణ్ణి ప్రసన్నం జేసుకోవాలని గ్రీష్మంలో తపమాచరిస్తుంది శరీరాన్ని శుష్కింప జేసుకుని బీటలు వారుతుంది. వరుణుడు ప్రసన్నుడై వర్ష జలధారలచే భూమితల్లిని పులకరింపజేస్తాడు. అంతటితో పుడమితల్లి వేదన మటుమాయమవుతుంది. అట్లాగే వనదేవత వసంతుణ్ణి ప్రసన్నం చేసుకోవాలని శిశిరంలో ఆకులన్నీ రాల్చుకొని మోడై తపస్సు చేస్తుంది. వసంతుడు ప్రసన్నుడై వనదేవతను కరుణించి చివురులతో, పువ్వులతో ప్రహర్షంగలిగిస్తాడు. అంతటితో వనదేవత కోర్కెలీడేరి తుష్టిని పొందుతుంది.

మఱి నేనో? ఎన్ని పూజలు చేసినా నీవు నావంక జూచవు కరుణింపవు నీ యమృత ప్రసాదదృక్కులతో నన్ను పులకింపజేయవు! కారణము?

## 6

ఈ భూమండలాన్నంతా అనంత సౌందర్యాన్ని గుది గుచ్చావు కోట్లకొలది జీవులయందు నీ లీలావిలాసాన్ని విచిత్ర రూపాలతో వ్యాప్తిజేశావు. సృష్టిలో ప్రతివస్తువు నీ ప్రతిబింబమనే సంగతి తెలుసుకోలేకపోతున్నాను. నా యీ అజ్ఞానానికి దుఃఖింపనా? గర్వింపనా? అందుకే 'తెరతీయగ రాదా నాలో తెరతీయగరాదా' అని పదేపదే నీకు విషయాంజలుల నర్పిస్తున్నాను.

## 7

ప్రభూ! హేమంతంలో తరులతా గుల్మములు రాత్రంతా సూర్యభగవానుని కోసం పరితపించి దుఃఖాశ్రువులను ఆకుల నుండి, పూవులనుండి భూమిమీదికి ఒక్కటొక్కటిగా రాలుస్తూవుంటవి. గగనాధిపుడు ప్రభాతమున ప్రసన్నుడై తన స్వర్ణారుణ లలిత రోచిస్సులను తరులతా గుల్మములపై ప్రసరింపగానే తమ దుఃఖాన్ని మఱచి కలకల హర్షిస్తూ వుంటవి. మరి నేను నీ కొఱకు రాత్రింబవళ్ళు కన్నీరొలుకు తున్నాను. నీ ప్రసన్న దర్శనభాగ్యంచేత నన్ను హర్ష పులకితను జేయవెందుకని?

## 8

తోటలో పూచిన గులాబీపూలన్నీ త్రుంచి నీపూజకు కోసి తెచ్చాను. ఎన్నిపూవులు నీకు సమర్పణజేస్తే - అంత

యొక్క వదయు నామీద ప్రసరిస్తుందని నా దురాశ. ప్రభూ నా దెంతటి మూర్ఖత్వము! గులాబీ మొక్కలుగూడ నీపూజకై పూవులను తమంతతామే సృజించుకొని నీకొఱకు వేచియున్న వని నాకు తెలియదు. పాపమూ పూలమొక్కల పూజను నష్టకలిగిన నాపూలపూజను నీవు స్వీకరిస్తావా ప్రభూ?

# 9

సూర్యోదయముయింది. సుందర ప్రభాతం సృష్టికి దివ్యసౌందర్యాన్ని సమకూర్చింది. జగత్తు చైతన్యాన్ని పొందింది. అడవులు, కొండలు, నదీనదాలు తాము పొందిన ఉపకృతికి కానుకగా విశ్వవిభునికి వందన సహస్రాలు అంద జేస్తున్నవి. తమలోవున్న అపార సౌందర్యాన్ని, అనంత నిధుల్ని జీవకోటికి దోసిళ్ళతో ధారపోస్తున్నాయి. మరి నేనో! దోసిలికట్టి యాచకునివలె స్వీకరిస్తున్నాను. ఇదెంతటి సిగ్గుచేటు!

# 10

ప్రభూ! బాల్య, కౌమార, యౌవన, ప్రౌఢావస్థలు గడిచిపోయినవి- వృద్ధాప్యమనే జీర్ణ పర్ణశాలలో ప్రస్తుతం నివసిస్తున్నాను. కాని కాలమో? పారాణి పెట్టుకొని, పరికిణీ త్రొక్కాడే బాలవలె వుంది. ఆమెలో యొట్టిమార్పు లేదు. నా చిన్నతనంలో వసంతాన్ని యే విధంగా జూచానో, ఇప్పుడుగూడ ఆమె ఆ విధంగానే- కిసలయ కోరకాల్ని వెదజల్లుతూ- చిన్నారి బాలలావుంది. కోటి కోటి మానవ మహాసంగమాలు గడిచిపోయినప్పటికీ ఆమె యెప్పటికీ బాల

గానే వుంటుందేమో! ప్రభూ! ప్రకృతిపై నీ కంతటి అవ్యాజానురాగం యెందుకనీ?

## 11

ప్రభూ! నా జీవనయాత్ర ముగింపుకొస్తున్నది. అదుగడుగునా నీ దర్శనభాగ్యానికై నేబడినపాట్లు అంతర్యామివైన నీకు తెలిసే వుంటుంది! తొణికిన కన్నీళ్ళు, లేచిన హృదయ తరంగాలు, పలికిన మధురగీతాలు, విలుప్తమైనవి. శిశిరంలో ఆకురాలిన మోడువలె తేజోవిహీనంగా వున్నాను. ముందుకు పయనించి గమ్యానికి చేరుకొనుటకుగాని, వెనుదిరిగి స్వస్థలానికి చేరుకొనుటకుగాని అసమర్థత నాలో వ్యక్తమవుతున్నది. అందుకే నిర్జనమైన ఈ నదీతీరంలో-ఈ మఱ్ఱిచెట్టు క్రింద విశ్రమిస్తున్నాను. ఇంక నీవే బాటసారివై వచ్చి నన్ను స్వీకరించాలి. నా మధురస్వప్నాలను నీవే ఫలింపజేయాలి.

## 12

ప్రభూ! ఒకనాటికి నీ శుభకరమైన దివ్యదర్శనం నేను పొందగలననీ, నీ ఆనందజ్యోతినుండి ఒక అమృత కిరణం నాపై ప్రసరిస్తుందనీ నా దృఢమైన విశ్వాసం. నా చెలిమాత్రం అది అసంభవమని చెబుతున్నది. అయితే నా హృదయం మాత్రం ఆమెమాటలను నమ్మనంటున్నది. దూరంగా కనిపిస్తున్న ప్రతి వెలుగును, దీపాన్ని నీవుగా భావిస్తాను. నీవు దగ్గఱగా వచ్చి నీ ఆనంద కిరణాలలో నన్ను ముంచివేస్తావని యెదురు చూస్తుంటాను.

## 13

నిశా సమయం. నదీ ప్రవాహం. నేనే పడవనడుపుతూ ఒంటరిగా పయనిస్తున్నాను. అవతలి తీరాన్ని చేరుకోవాలని నా ప్రయాణ నింగిని పండు వెన్నెల కాస్తూవుంది. నదీ తరంగాలకు అనుకూలంగా లయబద్ధం చేస్తూ నీ గురించి మధుర గీతం కూడ పాడుతున్నాను. తరంగాలలో కొంతకోనల నుండి యెన్నో పూల తెప్పలు కొట్టుకువస్తున్నాయి. ఆ పూల తెప్పలు నా పడవకు తగిలి రెండు పాయలుగా చీలి, తెల్లత్రాచుల్లా చెదిరిపోతున్నవి అచ్చటచ్చట గండశిలలు కనిపిస్తున్నవి. ఒక గండ శిలకు తగిలి నా పడవ ముక్కలు చెక్కలు కావాలని నా ఆకాంక్ష. కాని నా ప్రయత్నాన్ని విఫలంజేసి నా పడవను, నన్ను రక్షిస్తున్నావు కాని తీరానికి జేర్పవు! తీర్చి నా కోరిక మన్నింపవు.

ప్రభూ! నేను నీ అనంతమైన వాత్సల్యాన్నిగాని వరాల్నిగాని దివ్యత్వాన్నిగాని కోరుటలేదు. లేచిన నీటికెరటం నీటిలోనే కలిసిపోయినట్లు, పరిమళిస్తున్న పుష్పసుగంధం పూవులోనే అణిగిపోయినట్లు, వెలుగులు చిందుతున్న దీపకాంతులు దీపంలోనే అంతర్హితమైనట్లు, నీ కాంతి కిరణాన్నైన నేను నీ దివ్యకాంతిలో లీనంకావాలని ప్రతి క్షణం కోరుకుంటున్నాను.

## 14

ప్రభూ! ఈనాడు సూర్యోదయంనుండి సూర్యాస్తమయం వరకు కనులు మూసుకొని నీ ధ్యానం చేశాను-

నీ మధురనామాలను జపించాను. నీ దివ్యరూపాలను మన స్సులో చిత్రించుకొని నా కోరికను నీకు విన్నవించుకున్నాను. నీ దర్శన భాగ్యాన్ని కోరుకున్నాను. ధ్యానమగ్నుడనైన నేను మూడుసార్లు కనులు విప్పిజూచాను. మొదటిసారి కనులు విప్పిజూచినపుడు మట్టిలో ఆడుకొంటున్న పాప కని పించింది. రెండవసారి జూచినపుడు 'పట్టెడన్నం పెట్టమ్మా!' అంటూ నిలబడిన ఒక అనాధ స్త్రీ కనిపించింది. మూడవసారి కనులు తెఱచినపుడు నడుమువంగి, మార్గం తెలియక తారాడే దిక్కులేని వృద్ధుడు కనిపించాడు. ఆ ముగ్గురినీ జూచి కనులుమూసికొని మళ్ళీ ధ్యానంలో నిమగ్నుడ నయ్యాను.

నేను పగలంతా నిన్ను ధ్యానిస్తూ మనసులో చిత్రించుకున్న మిథ్యారూపాలు నీవు కావనీ, నా ధ్యానమునకు సంతసించి మూడుమూర్తులతో దర్శన మిచ్చుటకు వచ్చిన 'తేజోరూపుడవనీ, యిప్పుడు స్ఫురిస్తున్నది.

పాపకు అంటిన ధూళిని దులిపి హృదయానికి హత్తు కొనలేకపోయాను. పట్టెడన్నం పెట్టమని యెదుట నిలిచిన క్షుధార్తురాలికి అన్నం పెట్టలేకపోయాను. దిక్కులేని వృద్ధునికి ఆశ్రయమిచ్చి ఆదరించలేకపోయాను. ఆ మూడు మూర్తులను నీవని తెలుసుకొనలేకపోయాను. నీ దయను సహితం సద్వినియోగం చేసుకొనలేని నా దురదృష్టాన్ని యేమని నిందింపను?

## 15

త్రేతాయుగంలో రావణబ్రహ్మ రాక్షసుడై నప్పటికీ గొప్పశివపూజా దురంధరుడనీ, ప్రతిదినము కోటి శివలింగాలను అర్చించేవాడనీ, పురాణాల్లో చదువుతూ వుంటాము. అట్లాగే భ్రమరంకూడా ప్రభాతకాలం నుండి ప్రారంభిస్తుంది తన ఆరాధన. వికసించిన ప్రతి పుష్పాన్ని దైవమందిరంగా భావిస్తుంది. పుష్పసౌందర్యాన్ని, సుగంధాన్ని సత్యదేవతగా భావిస్తుంది. మధురనృత్యంతో, దివ్యగానంతో ప్రతి పుష్పానికి అంజలి గావిస్తుంది. పుష్పోపరిభాగాన్ని చేరి మౌనముద్రను దాల్చి, యోగాసనం ధరిస్తుంది. మకరందం అనే సత్యదేవత దివ్యతీర్థాన్ని సేవిస్తుంది. మఱల మరొక పుష్పమందిరానికి జేరుకొంటుంది. మఱల అదే గీతం! అదే నృత్యం! అదే అరాధన! విసుగుగాని, విరామం గాని భ్రమరానికి లేదు.

మఱి నేనో! పాడేగీతాన్ని మధ్యలోనే ఆపివేస్తాను. చేసేఆరాధనలో మనస్సు లీనంచేయను. అంతులేని విసుగు. కాని నాకు కావలసినంత విరామం మాత్రం కావాలి.

## 16

ఇది వసంతం! చెట్లన్నీ చిగిర్చి, ప్రకృతిమాత పచ్చని పట్టుచీర కట్టుకున్నట్లుంది. పుష్పసుగంధం మలయమారుతంలో కలిసి దశదిశలా గుబాళిస్తున్నది.

కోకిల సన్నని గొంతుతో ఆలపిస్తున్నది. ఆ ఆలాపన దూరదేశంలో వున్న తన ప్రియునిరమ్మనిపిలుస్తున్నట్లున్నది.

బృందావనంలో పొదలమాటున దాగిన గోపాలకృష్ణుని రాధ రమ్మని పిలుస్తున్నట్లున్నది. ఆ పిలుపులో దృఢత్వం, నిశ్చలత్వం తొణికిసలాడుతూవుంది. తన పిలుపువిని తన ప్రియుడు రాగలడనే విశ్వాసం ఆ పిలుపులోవుంది. కొండలు, కోనలు ప్రతిధ్వనిస్తున్న ఆ రాగాలాపనలో కోటికోటి స్వరసాలే కాదు, కొండంత ఆత్మ విశ్వాసంకూడా ప్రియునిపై వున్నట్లు వ్యక్తమవుతున్నది.

మరి నేనో? నీ మధురగీతం ఆలపిస్తూనే నీవు వస్తావో రావో అని అవనమ్మకం నన్ను వేధిస్తూవుంటుంది. నిన్ను స్మరిస్తూనే నీవు వున్నావో లేవో అనే అవిశ్వాసం నన్ను బాధిస్తూ వుంటుంది. నా ఆరాధనలో అవిశ్వాసం దోబూచులాడుతుంటుంది. కొండలు కోనలు ప్రతిధ్వనించే కోకిల కంఠంలోవున్న నిశ్చలత్వం, పరిపూర్ణ విశ్వాసం, మధురానురాగ గీతాలాపనలు, నానీరవ, నిస్తేజ కంఠస్వరంలో ఎక్కడ వున్నవి ప్రభూ!

# 17

ప్రభూ! నీదయాభిక్ష కొరకు నీ ద్వారం దగ్గర అనేక మంది వేచియున్నారు. నేనుకూడ వారిలో నొకడను. వారిలో ఎంతోమంది త్యాగధనులు ఉన్నారు. పరుల మేలుకొఱకు ప్రాణాలర్పించినవారు, దీనజనోద్ధరణకై దీక్షవహించి, సమస్తము కోలుపోయిన వారు వున్నారు. వారిని వెనుకకునెట్టి కొంతమంది ముందుకు త్రోసుకువస్తున్నారు:

ప్రభూ! నా కండలికంటె ముందుగా నీ ప్రేమభిక్షకై కొనాలని లేదు. చిట్టచివరి యాచకునిగా నుండి నీ భిక్షను

గ్గా కోవాలని వుంది. ఎందువలనవంటే నేను అకర్మణ్యుడను! జీవితంలో ఎన్నో మంచిపనులు, ఘనకార్యాలు చేయాలను కున్నాను. కాని ఏమీ చేయలేకపోయాను. ఎట్టి అర్హత నాకున్నదని చెప్పి ముందుగా నీ దయాభిక్షను యాచింతును! అందుకే ఆ త్యాగధనుల చరణధూళిని శిరస్సున ధరిస్తూ, నీ పదపంకజాలను చేరుకుని, చివటి యాచకునిగా చేతులు చాచి యాచిస్తాను.

# 18

తేన టీగలు దూర దూర వనస్థలులనుండి మధువును సంగ్రహించి, మోసుకు వస్తాయి! భద్రంగా ఆ తేనెను తేనెతుట్టెలో భద్రపరుస్తాయి. ఒకనాడు వేటగాడెవడో దానిని పరికిస్తాడు. మంటలు పెట్టి తేనే టీగలను తరిమివేస్తాడు తేన తుట్టెను కొల్లగొడతాడు.

నేను కూడ తేన టీగవలె ధన సంచయాన్ని చేస్తు న్నాను. వేటకాడు నన్ను తరిమి నా నిధిని కొల్లగొట్టకముందే నిర్ధనులైన పీడితులకు నేనెందుకు పంచిపెట్టగూడదు వేట గాని కర్కశమైన వాక్కులుగాని, కఠోరమైన దృష్టిగాని నా మీద బడకుండ, నేనెందుకు తప్పించుకొన గూడదు? నా నిధినంత ముందుగానే పేదలకు పంచి, అమృతసారమైన మృదు వాక్కులను, కృతజ్ఞతా పూర్వకమైన మధుర దృష్టిని నే నెందులకు పొందరాదు? కాని, నా స్వార్థం ఆ త్యాగాన్ని చేయనిస్తుందా అన్నదే ప్రశ్న!

## 19

ప్రభూ! నాకు గతంలో ఎన్నిజన్మలు గడిచినవో తెలియదు. ముందు ముందు మరెన్ని జన్మలు రానున్నవో అంతకంటే యెఱుగను. ఈ జన్మలో నిన్ను స్మరిస్తున్నాను ఇదే నా జన్మకు పరమ సౌభాగ్యంగా భావిస్తున్నాను.

శిరీషకోమలమైన నా హృదయాన్ని విప్పి యెన్నో మధుర నివేదనలు నీకు విన్నవించాను. పలుకులలో, పాటలతో, నాట్యంతో నా భావాలను తెలియజేశాను. వాని సారమంత నీకు విప్పి జెప్పనవసరంలేదు. నీ దివ్య జ్యోతిలో నన్ను విలుప్తం జేసుకొమ్మనీ, నీ ఆనంద సాగరంలో ఒక బిందువుగా పరిగ్రహింపమనీ!

ఆ మహాభాగ్యం నాకెన్నడు కలుగుతోందో! అసలు కలుగుతుందో లేదో చెప్పలేను నిన్ను మనసార ప్రేమించ గలిగాను! ఈ జన్మకు అదే నాకు పదివేలు!

ప్రభూ! ఎన్ని జన్మలు నాకు కలిగినా యేవగించుకోను! నిన్ను స్మరిస్తూ నీవు సృజించిన జీవులను తిరస్కరించకుండా వుండేబుద్ధిని ప్రసాదించు. అంతేచాలు! అదేపదివేలు! నీవు నా హృదయంలో నాట్యమాడుతువుంటే చాలు! ఎన్ని జన్మలెదురైనా, ఎట్టి కష్టాలు ముదిపడినా, చిఱునవ్వుతో జీవయాత్రలు సాగిస్తాను, ఇదే నా వినయాంజలి! నా వినయాంజలిని మన్నిస్తావు కదూ ప్రభూ!

## 20

ప్రభూ! దూరంగా నీ మురళీ నినాదం, మువ్వల రవళులు వినిపిస్తూ వున్నవి. క్రమేపి ఆనాదం ఆరవళులు - దగ్గ

ఆగా వస్తున్నట్లు అనిపిస్తున్నది. ముగ్ధమైన నా హృదంలో సిగ్గు, భయము పెల్లుబుకుతున్నవి. నీవు నన్ను సమీపించినప్పుడు నేనేవిధంగా ప్రవర్తింపవలసివుంటుందో ఏమి మాట్లాడవలసి వుంటుందో తెలియదు. అందుకే యీ సిగ్గు భయము నన్నావరించి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నవి.

ప్రభూ! ఒకరోజు గడువు నాకు ప్రసాదింపు! నేడుగాక రేపు నీ దర్శన భాగ్యాన్ని ప్రసాదింపు! ఈలోగా నీ పాద సన్నిధిని నేనే విధముగా ప్రవర్తించాలో, ఏవిధంగా మాట్లాడాలో నా చెలిదగ్గఱ నేర్చుకుంటాను. ఈ నాటికి నీ మురళీ నినాదము, మువ్వలరవళులే నాకు వరప్రసాదముగా భావిస్తాను.

## 21

తూర్పున వేగుచుక్క పొడిచింది. వేగంగా పైకి యెక్కుతోంది. నవారుణ ప్రభలు రానున్నవనీ, నవ శుభోదయం జరుగనున్నదనీ, విశ్వవిభుని శుభదర్శనం కానున్నదనీ, తమలో నున్న ఆనందాన్ని, అమృతాన్ని అఖిల జీవులకు సమర్పణ జేసే శుభసమయం ఆసన్నమయినదనీ, వైతాళికుని వలె శుక్రతార చెబుతున్నదా అనిపిస్తున్నది. ఈ సంకేతాన్ని గుర్తించి నేనెంత వఱకు అనుసరిస్తున్నాను?

## 22

ప్రభూ! నిండు హృదయంతో నీకు కర్పూర నీరాజన మిస్తున్నాను. ఈ హారతి కర్పూరమువలె నన్ను గూడ నీలో

ఆత్మార్పణ జేసుకొనే భాగ్యాన్ని కలిగించు! సుందరమైన నీ శ్రీరూపము ముందు మువ్వవలె పద్మాసనం వేసుకుని నీలో అంతర్భూత మవుతున్నది. తెల్లని మల్లెపూవులాంటి తన స్వరూపాన్ని, ఆనంద గీతాన్ని పాడుతూ ఆహుతవుతున్నది. ప్రభూ నన్ను కూడ హారతి కర్పూరమువలె నీలో లీనం చేసుకుని నాకు శుభయోగాన్ని కలిగించు!

## 23

భూమి మీద చీమల బారులు, ఆకాశంలో పక్షుల బారులు ఎంతటి క్రమశిక్షణతో పయనిస్తూ వుంటవి? వెనుకబడిన వాటిని తమతో కలుపుకుంటు, చెదిరిపోయిన వాటిని చేర దీసుకుని ముందుకు పయనిస్తూ వుంటవి. మానవులు కూడ అంతటి ప్రేమ, సహకారంతో మెలిగితే అదెంతటి మాధుర్యము! లోకంలో దారి తెలియని అజ్ఞులు నావంటి వారు కోకొల్లలు. వారికి కూడ జ్ఞానోపదేశం గలుగజేసి ఉన్నత పథాలవైపు పయనింపజేయడం జ్ఞానుల ధర్మంగదా!

## 24

ప్రభూ! షోడశ కళలతో తొణికే వాడివని నిన్ను లోకం కోటి గొంతులతో స్తుతిస్తూవుంటుంది. నిన్ను ప్రత్యక్షంగా చూడలేదు. కాని నీ రూపాలను నా మనస్సులో అనేక విధాలుగా చిత్రించుకుని దర్శిస్తూ వుంటాను. ప్రభూ! నేను నా మనస్సును నమ్మడంలేదు, అదంతా భ్రమగా భావిస్తూ వుంటాను. అందుకే నిన్ను ఇంతగా వేడుకుంటు

న్నాను. భ్రమగా భావిస్తున్న మనస్సునకు గాకుండ నిజమును కుంటున్న కన్నులకు కనబడమని వేడుకుంటున్నాను.

## 25

గ్రీష్మం తరలిపోయింది. ఆషాఢ మేఘాలు అంతటా అలుముకున్నవి. జీవకోటి తాపం చల్లబడింది. వరుణదేవుని దయారసమా అన్నట్లు తొలకరి జల్లులు తోటకి మేదిని సుగంధపూరిత మయింది. నెమిళ్ళు నృత్యం జేస్తున్నవి వని తలు పరదేశాలలో నున్న తమ భర్తలను దలుచుకుని విరహ దుఃఖాన్ని పొందుతున్నారు ప్రభూ! ఈ వర్ష మేఘాలను చూడగానే నా విరహాగ్ని రగుల్కొంటున్నది. దానిని యెవ రితో, యే విధంగా ప్రకటింపను ప్రభూ?

## 26

ప్రభూ! నింగి నీలాకాశం నీ అభయ ముద్రగా భావి స్తున్నాను. నిర్మలమైన మనస్సుతో ధ్యానించే శక్తి నివ్వు! ఉభయ సంధ్యలను నీ పరంజ్యోతి స్వరూపాలుగా భావిస్తు న్నాను. భక్తి శ్రద్ధలతో ప్రణమిల్లే మనస్సును గలుగజేయి! జలధి తరంగాలను నీ దయామృత ధృక్ప్రసారములుగా భావిస్తున్నాను. వానితో నన్ను అభిషేకింపు! ప్రభూ! అదిగో! దూరముగ కనిపిస్తున్న ఆనీలి వన రేఖకు ఆవలనున్న దిగంతంలో భూమిని ఆకాశం జేరదీసుకున్నట్లు నన్ను నీలో మిళితం జేసుకో!

## 27

రంగురంగుల ఇంద్రధనుస్సును లోకం వింతగా జూస్తుంది. వన్నెల చందమామను జూచి వాలిపోతుంది లోకం హర్షంతో! ప్రభూ! నీవుకూడా అంతేనా? నాలో వన్నెలు చిన్నెలు ఏమీ లేవు! మనస్సులోని కోరికను కూడ విప్పిచెప్పలేని ముగ్ధజీవిని, అన్ని విషయాలను ఆమూలాగ్రముగా అడిగి తెలుసుకుని ఆదరించు ప్రభూ!

## 28

ప్రభూ! వీణమీటితేనే పలుకుతుంది. మృదంగం వాయిస్తేనే మ్రోగుతుంది. నేనుకూడ అంతే! నీవు అనుగ్రహిస్తేనే నేను చైతన్యాన్ని పొందగలుగుతాను. నీవు ఆశీర్వదిస్తేనే అమరత్వాన్ని పొందగలుగుతాను. నీ దివ్యతేజస్సును నాపై చిలకరిస్తేనే నేను దివ్యత్వాన్ని పొందగలుగుతాను. పూర్ణమానవత్వాన్ని పొందగలుగుతాను. అంతా నీలోనేవుంది. నాలో ఏమీ లేదు.

## 29

రామప్ప గుడిలోవున్న నంది విగ్రహంఅన్నివైపులా చూస్తున్నట్లుంది. నందికి ముందు, వెనుక, ప్రక్కలను ఎటువైపున నిలబడినా, మనవైపే జూస్తున్నట్లు శిల్పిచేత చెక్కబడింది. ఆ శిల్పి నేడు బ్రతికివున్నట్లయితే నా నేత్ర కుముదములనుగూడా ఆ నందికివలె అమర్చుమని వేడుకుని వుందును. ఎందుకనగా– ప్రభూ! నేను ముందుకు జూచునపుడు నీవు వెనుకను, నేను వెనుకకు జూచునపుడు నీవు ప్రక్కలను దాగి

యుందు వేమోనని నా యనుమానము. అట్లుగాక అన్ని వైపులను చూచు నేత్రములున్న యెడల నీవు నానుండి తప్పించుకొనలేవుగదా ప్రభూ!

## 30

ప్రభూ! నాలోనేను ఏకాంత సంగీతం పాడుకుంటున్నాను. ఎవరిని గుఱించోకాదు ప్రభూ! ఆ సంగీతం నీ గుఱించేసుమా! నీమీద నాకున్న అనంత విరహాన్ని చిన్ని చిన్ని మాటలతో, భావాలతో పాడగిపాడుకుంటున్నాను. ఈ అనంత విరహానికి నాలోని అల్పమైన భాషకు పొంతన కుదరకుండ వుంది. అనంత భావాలను అల్పమైన భాషలో వ్యక్తీకరింపలేకపోతున్నాను. అందుకనే అప్పుడప్పుడు పాట ఆగిపోయి మౌనముద్ర దాలుస్తువుంటాను. వేదన తెలుపలేక కన్నీళ్ళు తోణుకుతూ వుంటాను. అందులకు నన్ను క్షమించు ప్రభూ!

## 31

ప్రభూ! నీవు నాకు కనిపించకపోయినా, నీమీద నాకు విశ్వాసం సడలిపోదు! ఎందుచేత? నీవే నాకు దిక్కనీ, నీవే నా జీవన సర్వస్వమనీ భావిస్తూ వుంటాను. ఎవరికీ చెప్పని రహస్యాలు నీకు చెబుతుంటాను. ఎవరినీ కోరని కోరికలు నిన్ను కోరుకుంటూవుంటాను. అప్పుడప్పుడు కోపిస్తూవుంటాను. ప్రేమిస్తూవుంటాను. అనేక విధాలుగా నీకు రూపకల్పనజేస్తాను. నేనే నీవుగా నీవే నేనుగా భావిస్తాను. ఇదంతా పిచ్చికాదుగదా!

## 32

ఒక శిల్పి గండశిలను స్తంభముగా చెక్కి దానినుండి సప్తస్వరాలను పలికించినాడట. ప్రభూ! నీవుగూడ నాలో సప్తస్వరాలను పలికింపు. నీయనంతమైన గుణనామములను కీర్తనచేస్తూ గానంలో మైమరచే శక్తిని నాకు ప్రసాదింపు. ఇది నీవు నాకిచ్చిన వరప్రసాదముగా భావిస్తాను. అమృత భాండముగా ఎంచుకుంటాను.

## 33

నేనీ పడవలో పయనిస్తున్నాను. ఎక్కడికని నన్నడగకండి. ఎవరికోసమని ప్రశ్నించకండి. అదొక సుందర ద్వీపం! అచ్చట ఆకలిగాని, దారిద్ర్యంగాని వుండవు. హెచ్చుతగ్గులుండవు విచ్చినపువ్వుల్లా అందరూ సంతోషంగా వుంటారు. సంకుచితత్వం ఉండదు. విజ్ఞానం, వికాసం గలిగిన మధుర మూర్తులు అచ్చటి మానవులు. ప్రభువు అందరికీ అన్ని కోరికలు దీరుస్తూవుంటాడు.

## 34

ప్రభూ! ఈ వసంతంలో తరులతలన్నీ చిగురించి పుష్పిస్తున్నవి. ఇది చూస్తుంటే-తరులతలన్నీ కొమ్మలు, రెమ్మలనే బాహువులతో, చిగుళ్లు అనే అంజలులతో పువ్వులనుధరించి, భక్తిభావంతో నీకునమర్పణ చేస్తున్నవా అని అనిపిస్తున్నది. ఆ తరులతలు హృదయాలను ద్రవింపజేసుకుని, పువ్వులను సృజించుకున్నవి. అందుకనే వాని పూజలను నీవు అందుకుంటున్నావు. నా హృదయరసం

నుండి నేనేమి సృజించుకుని నీకర్పణ జేస్తున్నాను? ప్రకృతి నుండి పూజా సామగ్రిని ప్రోవుచేసుకుని నాదనిజెప్పి నీకర్పణ జేస్తున్నాను. ఎంతటి పగుబాటు!

## 35

స్వామీ! ఈనాడు శారదపూర్ణిమ! నేటిరాత్రి దిగ్దిగంతాలు వెన్నెలలో మునిగి తేలుతుంటాయి. నదికి ఆవలివైపున నేనొక పర్ణకుటిని నిర్మించుకున్నాను. ఎవరులేని యేకాంత ప్రదేశమది! ప్రభూ! నేటిరాత్రికి నా కుటీరానికి విచ్చేసి పవిత్రం చేయవలసినదిగా వేడుకుంటున్నాను. ఒక వేళ నీవు వచ్చినట్లయితే ఆ శూన్య మందిరంలో నీకు ఒక ఆసనంకూడా వుండదు. అచ్చట మినుకు మినుకు మంటు ఒక దీపం మాత్రం వెలుగుతూవుంటుంది. ఈ దీనురాలు సితారాను మీటుతు ధ్యానముద్రలో కూర్చునివుంటుంది. నీకు నామీద దయగలిగితే నీ అమృతహస్తాన్ని నా శిరస్సుపై నుంచి ఆశీర్వదింపు.

## 36

ప్రభూ! దూరంగా గోదావరినదలో పడవనడిపే వాళ్ళపాట వినబడుతూవుంది. అవతలి ఒడ్డున తన ప్రేయసి వుందనీ, సుడిగుండాలుగాని, గాలివానలుగాని లేకుండ దరిజేర్చమనీ, ఆ పాటలోని భావం. ప్రభూ! నేనుగూడా వారితో వంతపాడుతున్నాను-నిన్ను జేరాలని నా ఆకాంక్ష. అందుకే విరహగీతాన్ని పాడుతున్నాను. మధ్యలో వ్యాధులుగాని, మరణంగాని లేకుండ నీలో కలిసేవరకు నాగీతి ఆగిపోకూడదని నా కోరిక.

## 37

ప్రభూ! జోగినిగా మారి యిల్లువాకిలి వదిలిపెట్టాను. ఒక చేతిలో సితారాను, మరొకచేతిలో జోలిని ధరించి నీ వాకిలిముందు ప్రేమభిక్షకై నిలుచున్నాను. 'మణిమాణిక్యాలుగాని, సుఖసౌఖ్యాలుగాని నిన్ను యాచించడంలేదు. నీకు నామీద దయకలిగినట్లయితే ప్రేమభిక్షపెట్టి, ప్రీతితో నన్నాశీర్వదించు! అంతే!

## 38

ప్రభూ! నీ అనురాగంకోసం నీ ఆలయంముందు నాట్యం చేసి చేసి నా కాలిగజ్జెలన్నీ రాలి త్రాడుమాత్రమే మిగిలివుంది. సితారాను మీటిమీటి తీగలన్నీ తెగిపోయినవి. నీ మధురగీతాన్ని పాడి పాడి గొంతు బొంగురుపోయింది. ఇంక కాలిగజ్జియలతో ఆడలేను సితారాను మీటలేను, గొంతెత్తి పాడలేను. అయినా నేను నిరాశ జెందను. కాని నా నోటినుండి 'నిర్దయుడా!' అను పలుకు అప్రయత్నంగా వస్తున్నది. ఆ పలుకును ఏ విధంగా పలుకను ప్రభూ!

## 39

వెన్నులు వ్రాలి నేలకొరుగుతున్న ఈ వరికంకులను జూస్తుంటే నా దురదృష్టమే వీనికిగూడ కట్టిందా అని యనిపిస్తున్నది. బృందావనంలో గోపికలు కృష్ణునితో రాసక్రీడలాడియాడి, యలసిసొలసి, కృష్ణుని భుజములపై మోముల మోపునట్లు, ఈ శాలిసస్యములుగూడ తమ మానస మంది

రాలలో రాసక్రీడలాడియాడి, యలసిసొలసి తమ మోములను కృష్ణుని భుజములపై మోపదలుచుచున్నవి నిజముగ నట వెన్నుడు లేకుండుటచే వెన్నులు నేలకొరుగుచున్నవి. ఓ శాలి సస్యములారా! మోసపోయినది మీరే కాదు, నేను! గూడ మీవలె కృష్ణుని నమ్మి మోసబోయితిని.

## 40

పల్లకి పూలతో నలంకరింపబడినది. మంగళతూర్యములు, శంఖనాదములు ధ్వనిస్తున్నవి బంధువులంత వధువును ఆశీర్వదించి, సాగనంపుతున్నారు. పల్లకి బయలుదేరింది. తల్లి కన్నీరు తొణుకుతూవుంది. పడవలో కూర్చున్న పెళ్ళికూతురు గూడ కన్నీటిబిందువులను రాల్చుతువుంది ప్రభూ! ఒకనాడు నాకుగూడ యీ తంతు జరుగుతుందో యేమో! ఈ విషాదాన్ని నేను సహింపలేను. అందుకే ముందుగా చెబుతున్నాను. మేళతాళాలు లేకుండ ఎవరికీ తెలియకుండ, యేకాంతముగా వచ్చి నన్ను వెంటగొనిపో, ప్రభూ!

## 41

ప్రభూ! నిన్ను రంజింపజేయడానికని మయూరి దగ్గఱకెళ్ళి నాట్యము నేర్చుకున్నాను. హంస దగ్గఱకుబోయి హొయలు చిందే నడకలు నేర్చుకున్నాను. కోకిల దగ్గఱకెళ్ళి గీతం, చిలుక దగ్గఱకు వెళ్ళి పలుకు నేర్చుకున్నాను. నిన్ను స్మరిస్తూ పై విద్యలనన్నింటిని ప్రదర్శిస్తుంటే నాకు విద్యలు నేర్పినవారంతా ఆశ్చర్యాన్ని, సిగ్గును పొందుతున్నారు. నీలాకాశంలోని తారలు, నదీతీరాలలోనున్న యిసుకపొరలు, దేవాలయాలలోనున్న రాతిశిల్పాలు నన్ను జూచి 'అంతా

రాధ పోలిక' అని అంటున్నవి. ప్రభూ! రాధం టేనీ కెంతో అను రాగం అని విన్నాను. అట్టి రాధ పోలిక ఉన్న నాపై రవంత అభిమానం చూపకూడదా ప్రభూ!

## 42

ప్రభూ! సప్తర్షి మండలం రోజూ ధ్రువనక్షత్రాన్ని చుట్టివస్తున్నది. కాని చేరువకు చేరలేకపోతున్నది. ఉదయ-సాయంసంధ్యలు ఒకదాని తరువాత ఒకటి వస్తున్నవి. కాని రెండు ఒక్క-చోటికి కలియలేకపోతున్నవి. ప్రభూ! నేను గూడ నిన్ను ఆదికాలంనుండి పూజిస్తున్నాను. కాని నిన్ను చేరలేకపోతున్నాను. నీ చుట్టు తిరగడంలోనే పరమార్థం వుందా? అందుకే మమ్మల్ని దగ్గఱగా చేర్చుకోలేక పోతు న్నావా?

## 43

ప్రభూ! జీవకళ ఉట్టిపడేటట్లు ఒక అద్భుత చిత్రం లిఖిస్తున్నాను పొన్నచెట్టు- దాని క్రింద కపిలధేనువు, దానికి సమీపంగా త్రిభంగిగా నీవు నిలిచినట్లు చిత్రించాను చంద్ర బింబమువంటి నీ మోమును, పద్మదళములవంటి నీ కన్నులను ఇంద్రధనుస్సువంటి నెమిలిపింఛమును, చిగుళ్ళవంటి నీ చేతి వ్రేళ్ళతో పట్టుకొనబడి, నీ యధరపల్లవాన్ని స్పృశిస్తున్న వేణువును అద్భుతంగా చిత్రించాను. జీవకళ ఉట్టిపడు తున్నది చిత్రంలో లిఖితబడిన నీవు మురళిని మ్రోయిస్తు న్నావు. చిత్రంలో ప్రతివస్తువు కదులుతోంది. నీ మురళీ నాదంలో నేను కఱగిపోతున్నాను చైతన్యం విలుప్తమై

జడత్వం నన్నావహిస్తున్నది. ఇదంతా నా భ్రమయా? లేక నీ యింద్రజాలమా ప్రభూ?

## 44

శిశిరంలో ఆకులు రాలుతున్నట్లే, నాలో గూడ వృద్ధాప్యము అనే శిశిరం దాపురించింది. సర్వశక్తులు ఉడిగిపోతున్నవి. శిశిరం తరువాత వసంతం వస్తుందనీ, వసంతంలో నవచైతన్యం కలుగుతుందనీ, నాకుగూడ తెలిసిన విషయమే అంతేగాక, నాకు మఱల నూతనజన్మ లభిస్తుందనీ, నవచైతన్యం నాలో వికసిస్తుందనిగూడ యెఱుగుదును. ప్రభూ! ఇంతకు నా మనవి అవధరింపు! కాలచక్రంతో కలిసి తిరుగలేననీ, కనికరించి ఆదరింపవలసినదనీ నా వేడికోలు!

## 45

తొలిఆషాఢమేఘం ఆకాశాన్ని ఆవరించింది. ఆషాఢమేఘం ఉదయింపగానే అందఱిలో విరహాగ్ని రగుల్కొంటున్నది. ప్రభూ! నేనుగూడ నీ విరహాగ్నిలో తపిస్తున్నాను. విరహగీతాన్ని భైరవరాగంలో ఎలుగెత్తి పాడుతున్నాను. ఉఱుములు, మెఱుపులు, చిటపట చినుకులు నా గీతికకు లయ తాళములు సమకూరుస్తున్నవి. గాఢాంధకారమైన వర్ష జలధారలతో నిండిన యీ నిశా సమయమున క్రమక్రమంగా బెగ్గిలుతున్న నా గాత్ర స్ఫుటత్వాన్ని నీవువన్న యెవ్వరు ఆపలేరు. నా హృదయం వ్రక్కలు గాక ముందే వచ్చి, నన్ను కరుణించి, నా హృదయశోకాన్ని అణిచివేయి స్వామీ!

## 46

పంజరంలో వున్న రామచిలుక బయటి ప్రపంచంలో పరుగులెత్తాలని ఆశిస్తుంది. రివ్వున యెగిరి ఆకాశాన్ని చుట్టి రావాలనుకుంటుంది. రెక్కలు టపటప కొట్టుకుంటుంది. పంజరం అడ్డుకొనగా రామచిలుక చిన్నబోతుంది. చింతిస్తుంది తపిస్తుంది. ప్రభూ! ఈ బాధకు కారణం - రామచిలుక రెక్కలు కలిగి వుండడమేనని నా భావన. రెక్కలు లేకపోయినట్లయితే రామచిలుక యెగురుటకు యత్నించేదే కాదు, తపించేదే కాదు.

అలాగే నేను తపించడానికికూడ నీవే కారణం. నాకు భక్తి అనే మధుకలశాన్ని అందించావు భక్తి లేకపోయినట్లయితే నీ కొఱకింత తాపం కలిగేదా? భక్తి నివ్వబట్టే ఇంత రక్తి కలిగింది స్వామీ.

## 47

సముద్రము ఒడ్డున వున్న ఆలుచిప్పలలో స్వాతి కార్తెలో కురిసిన వర్షపు చినుకులు ముత్యములుగా మారుతవని లోకములో చెప్పుకుంటారు. ఆ మాట నిజమో అబద్ధమో తెలియదు. కాని, ప్రభూ! భక్తి అనే ఆలుచిప్ప నీ దయవలన నా హృదయంలో అమర్చబడివుంది. మహాత్ములు చెప్పిన పలుకులు, సూక్తులు నా హృదయమనే ఆలుచిప్పలోబడి ముత్యములయినవి. వానినే నేను యీ విధంగా పదేపదే పలుకుతున్నాను. ఈ పలికే పలుకులు నావిగావని నాకు తెలియును. అందువలననే అస్పష్టంగా

పాటు నా జీవన సర్వస్వమంత అశ్రువయత్నంగా నేలగూలింది. కిరాతుడు ఎంతో దయగలవాడు. గాయపడిన పక్షుల్ని తన వలనంచిలో వేసికొని వెళ్ళిపోయాడు. మరి నీవో? గాయపడిన నా హృదయాన్ని, జీవన సర్వస్వాన్ని వదిలి వెళ్ళిపోతున్నావు. ఇది నీకు న్యాయమా ప్రభూ?

## 52

ప్రభూ! ఈ కొండ శిఖరం మీదనుండి జూస్తుంటే భూమిమీద నడుస్తున్న మానవులు, జంతువులు, బండ్లు నా కన్నులకు ఆటవస్తువులుగా అల్పమైనవిగా కనిపిస్తున్నవి, ఇంత స్వల్పమైన దూరంలో వున్న వస్తువులు ఈ విధంగా కనిపిస్తుంటే యెక్కడో స్వర్గధామంలో వున్న నీకు మేము యే విధంగా కనిపిస్తామో కదా! అల్పమైన వస్తువులను ఎవరు లెక్కచేయరు. చీమల్ని, దోమల్ని మేమెంతవరకు పరిగణిస్తున్నాము? కాలిక్రిందపడినా, చేతిక్రింద నలిగినా మేము లెక్కించము. అట్లాగే నీవు మమ్మల్ని పరిగణిస్తున్నావా ప్రభూ!

## 53

'ఒంటరిగా ప్రయాణం చేస్తున్నాను. రాత్రి సమయం గాఢాంధకారం. ఒక యెత్తయిన గుట్టమీద దీపం వెలుగుతున్నది. ఆ దీపాన్ని చేరుకోవాలని నా ఆకాంక్ష. ఆ దీపం ఇంద్రధనుస్సుమాదిరిగా నవరంగులు వెదజల్లుతోంది. దగ్గరగా వెళ్ళి ఆ దివ్య తేజస్సును కళ్ళకద్దుకోవాలని నా కోరిక, అందుకే పయనిస్తున్నాను. దారిలో ఎత్తుపల్లాలు. చెట్లు పుట్టలు, నదీ నదాలు అన్నీ యెదురవుతున్నవి. అన్నీ దాటి

ముందుకు పోతున్నాను. దారిలో కఠిన శిలలు, కంటకాలు కాళ్ళకు గుచ్చుకుంటున్నవి. భయంకర క్రూరమృగాల భీకర ధ్వనులు వినిపిస్తున్నవి. అన్నింటినీ అవలీలగా దాటి ముందుకు పోతున్నాను. ఆ దీప కాంతులు ఉదయసంధ్యలో కలియకముందు చేరుకోవాలని నాకోరిక. ఈనా ప్రయాణం యీనాటిదికాదు. అనంత కాలంనుండి జరుగుతున్నది. దీపం నవకాంతులతో వెలుగుతుంటుంది నేను దీపాన్ని చేరుకోవాలని పయనిస్తుంటాను, నేను చేరుకొనకముందే ఆదీప కాంతులు ఉదయసంధ్యలో మిళితమై పోతుంటవి. ఇదీ కథ — నేనుదీప కాంతులను చేరుకోగలనా? నాయత్నం సఫలమవుతుందా?

## 54

ప్రభూ! ఈ సూర్యోదయ సుప్రభాతంలో సముద్ర తరంగాలను జూస్తుంటే - నేను గూడ ఈ ఆనందామృత వాహినిలో తరంగంగా మారాలనిపిస్తోంది దూర దూర ప్రదేశాలనుండి ఉవ్వెత్తున లేచిన కడలి తరంగాలు రివ్వున వచ్చి, మేదినీదేవి చరణ కమలాలను స్పృశించి తమ జీవితాలను అంతర్యాతం చేసుకుంటున్నవి. మానవ సమాజంగూడ భక్త్యావేశంతో తరంగాలుగా వచ్చి, నీచరణ కమలములను స్పృశించి, తమ జీవితాలను అంతర్యాతం జేసుకునే ఆ శుభ సమయం యెప్పుడు వస్తుంది ప్రభూ?

## 55

ప్రభూ! మధుర గీతాలను పాడిపాడి, యలసిపోయి అప్పుడప్పుడు మూగపోతుంటాను. అట్టి సమయంలో నన్ను అన్య మనస్కుడనై యున్నానని భావించకు! వధువు అత్త

వారింటికి వెళుతూ, పల్లకిలో తలవంచుకుని కూర్చుంటుంది. ఆ సమయంలో ఆ ముగ్ధసుకుమారి తన తల్లి దండ్రులను గురించిగాని, అంతకుముందు చెలులతో ఆడిన ఆట పాటలను గురించిగాని భావించదు. అంతకుముందురోజున తాళి గట్టి తలబ్రాలుబోసిన మధురమూర్తిని గురించి తలచుకుంటూ వుంటుంది. భావిజీవిత దాంపత్య శోభను గురించి మధుర స్వప్నాలను కంటూ వుంటుంది. అదే విధంగా ప్రభూ! నిన్ను పాడి పాడి మూగబోయినప్పుడు నీ మోహన రూపమే నా మనస్సులో మెదులుతూ వుంటుంది. నిన్ను గురించిన మధుర భావనలే రాజహంసలవలె నా మానస సరోవరంలో విహరిస్తూ వుంటవి.

## 56

వీణమీటుతూ విరహగీతాన్ని పాడుతున్నాను అది నిశా సమయం. అర్ధరాత్రి! రివ్వునగాలి వీచింది కిటికీ తలుపులు తెరచుకున్నవి. గాలితో బాటు వర్షపు జల్లులు కూడా నన్ను పులకరింపసాగినవి. వీణమీటుతూనే వున్నాను. ఎప్పుడు కన్నులు మూతబడినవో తెలియదు. అరుణోదయసమయంలో నా సఖివచ్చి నీ మూర్తిచరణ సన్నిధి? వ్రాలియున్న నా ముఖకమలంపైకెత్తింది. నాకు మెలకువచ్చి చూచు సరికి యేముంది? ధరించిన వస్త్రం తడిసి శరీరానికి అంటుకుపోయింది. నా చేతివ్రేళ్ళు వీణె తీగలపై వ్రాలియున్నవి. వీణాదండము నా భుజముపై నున్నది. 'పిచ్చిది!' అని పలికి నాసఖి నన్ను లోపలికి తీసికొని వెళ్ళింది.

అవును స్వామీ! నేను పిచ్చిదానినే! ఈ పిచ్చి నీవలన గలిగి నదే సుమా! నీవే ఈ పిచ్చిని కుదిర్చి చేరదీయవలెను.

## 57

చిన్ననాటి సంగతి. మా గ్రామ సమీపంలో వున్న గుట్టమీద ప్రతి సంవత్సరం తిరునాళ్లు జరుగుతూ వుంటుంది. ఒకసారి తోటి పిల్లలతో కలిసి నేనుగూడ తిరునాళ్ళకు వెళ్ళాను. నా సఖులందరు తల్లిదండ్రులిచ్చిన డబ్బులతో అన్నిరకాల ఆటవస్తువులు, మిఠాయిలు కొనుక్కున్నారు. నేను నా దగ్గఱ నున్నదంతా యిచ్చి ఒక కృష్ణ విగ్రహాన్ని కొనుక్కున్నాను.

నేను ఇంటికి వచ్చిన తరువాత నా కృష్ణ విగ్రహాన్ని జూచి కొందఱు 'ప్రియ'మన్నారు, కొందఱు 'చవుక' అని అన్నారు. ఒక పెద్ద ముత్తయిదువ మా అమ్మతో 'నీ కూతురు తిరునాళ్ళకెళ్ళి చక్కని మొగుణ్ణి తెచ్చుకుంది'అని పరిహాస మాడింది. ప్రభూ! ఆ పరిహాసము నిజమయింది!నీవు నాకు పతివి! నేను నీకు సఖివి! ఆ కృష్ణ విగ్రహం యిప్పటికీ నా పూజా మందిరంలో వుండి నా పూజా కుసుమాలను గైకొంటూ వుంది. నిన్ను ఆ విగ్రహంలో జూచుకొంటు న్నాను. ఆనాడు నా దగ్గఱవున్న ద్రవ్యాన్ని యిచ్చి ఆ బొమ్మను కొనుక్కున్నాను. ఈనాడు నా జీవన సర్వస్వం అర్పించడానికి సిద్ధంగా వున్నాను.

## 58

ప్రభూ! నా ప్రార్థనలు ఆలకిస్తూనే వున్నావు అమృత పూరితమైన దయార్ద్ర దృక్కులు నాపై ప్రసరిస్తూనే వున్నావు. అయితే ప్రభూ! ఆ అమృత బిందువులు నన్ను స్నిగ్ధస్నానమును జేయించి నా తాపమును జల్లార్చుటలేదు. గ్రీష్మ తప్తమైన మరు భూమిలో స్వల్పమైన వర్షపు జల్లు ఏవిధంగా తాపాన్ని, ఆవిరిని అధికం జేస్తూ వుంటుందో— ఆ విధంగానే ఈ నీ అమృత బిందువులు నా విరహాగ్నిని అధికం జేస్తున్నవి. ఆనంద ధామమైన నీ హృదయమందిరంలో నాకు చోటు నివ్వలేవా ప్రభూ? శివుని హృదయ మందిరంలో ముగ్ధ బాలిక గుడనాచి ప్రవేశించినట్లుగా నన్నుగూడ నీ హృదయమందిరంలో జొరబడునట్లు అవకాశ మిమ్ము! అప్పుడే నా హృదయ తాపం చల్లారి నాకు శాంతి చేకూరుతుంది.

## 59

వసంత ఋతువులో ప్రకృతి సుందరి యెంతో శోభాయమానంగా వుంటుంది. క్రొత్త చీర కట్టుకుని, క్రొత్త యందచందాలను వెదజల్లుతూ వుంటుంది. పుష్పిత లతా వృక్షములు తమ సుగంధాన్ని మలయ పవనుని ద్వార దూర ప్రదేశాలకు గొనిపోయి గుమ్మరించి వస్తూ వుంటాయి. కోకిలల కుహూ కుహూలు, తుమ్మెదల ఝుంకారము, సెలయేళ్ళ మధుర ధ్వనులు, ధరణీతలమంతా నూతన పరిమళాలతో గుబాళిస్తు వుంటుంది. కొద్దిరోజుల తరువాత ఈ

వసంతం పాతబడిపోతుంది. ప్రభూ! ఈవిధంగా అనేక వసంతాలను జూచి జూచి విసుగు పుడుతోంది. ఈ మధుర వసంతాలమీద నా కేటువంటి ఆసక్తి లేదు. అరవిందముల వంటి నీ దివ్య శ్రీ చరణములయందే నాకు తీరని యనురక్తి. నీలో నేను కలిసిపోయినప్పుడే నాకు దివ్య వసంతము. ప్రభూ! ఆ దివ్య వసంతం కోసమే యెంతకాలమైనా ఎదురు చూస్తూ వుంటాను.

## 60

ప్రభూ! నా శరీరంలోని ప్రతి యణువు సుఖ లాలసత్వాన్ని గోరుతున్నది నా యీ ఇంద్రియములద్వార ఆ యా రసముల నెంత యనుభవించినప్పటికీ పదేపదే ఆ యా రసములను ఇంద్రియములు వాంఛించుచున్నవి. నాహృదయ మందిరంలో వున్న దివ్య కణం మాత్రం అవన్నీ అసత్యమనీ ఆనందాన్ని యిచ్చే రసము వేరే వున్నదని చెబుతున్నది. అందుకనే నామనస్సును స్వాధీనము జేసుకుని నానర్వస్వము నీ కర్పణము గావిస్తున్నాను. ఈ శరీరమును నీదిగా భావిస్తున్నాను. ఈ నా ప్రయత్నములో సఫలతా నొందునట్లునన్ను అనుగ్రహింపు ప్రభూ!

## 61

ఇచ్చే దాతలు వున్నట్లయితే యాచకులు ప్రాణాలను గూడ కోరి యిబ్బంది పెడుతూ వుంటారు. వికసించిన కుసుమాన్ని జూచి మాలయ పవనుడు దరిజేరి, యాచించి, సుగంధాన్ని అపహరించడానికి యత్నిస్తూ వుంటాడు. నీతాకో

చిలుక తనకు కావలసిన రంగులను యాచింపడానికి యత్నిస్తూ వుంటుంది. ఇంకే నల్లని తుమ్మెద తన మధుర కవితలతో కుసుమాన్ని స్తుతులుజేస్తూ, తన మలినమైన షట్పదాలను సుకుమారమైన పువ్వు హృదయంపైనుంచి పుప్పొడులను హరించుటకు యత్నిస్తుంటుంది. ఇంకే తేనెటీగ మకరందాన్ని యాచిస్తుంది. పాప మా లలిత కుసుమం తన సుగంధాన్ని, పరాగాన్ని, మకరందాన్ని, యాచకులకు పంచి పెట్టి...విశ్వజిత్ యాగం జేసిన రఘుమహారాజు మాదిరిగా మారిపోతుంది. తరువాత శక్తిహీనమై, తల్లి యొడిలోనుండి జారి నేలబడుతుంది.

ప్రభూ! నీవు లతా కుసుమం మాదిరిగాకుండ అనంత శక్తిమంతుడవు. ఎందఱు ఎన్ని వస్తువులను యాచించినా యిస్తూవుంటావు. నిన్ను నేనేమీ యాచింపను. నాకేమి కావలెనో హృదయమెఱిగిన పతివి నీకు తెలియనిదేముంది? రెండు చేతులతో నీకు అంజలి ఘటిస్తు, నీ యనంత శక్తిని విజయమంగళ ఛందస్సులో కీర్తిస్తూ వుంటాను.

## 62

ప్రభూ! ఇంతకాలం శిథిలాలయంలో వున్న నీకు దీపం వెలిగిస్తూ వచ్చాను. ఈ ఏకాంత ప్రదేశంలో వున్న నీకు అర్చనలిస్తూ వచ్చాను. రేపటినుండి రాలేను ప్రభూ! నేను బహుదూరం వెళ్ళిపోతున్నాను. బహుశః రేపటినుండి నిర్జన ప్రదేశంలో వున్న యీ ఆలయంలో దీపం వెలిగించేవాళ్ళు అర్చనలిచ్చేవాళ్ళు వుండరేమో! అందుకే! యిదిగో నా హృదయాన్ని దీపపు వత్తిగాను, నా జీవన రసాన్ని స్నేహ

ధారగాను ప్రమిదలోనుంచి వెళ్ళిపోతున్నాను. నేను మళ్ళీ తిరిగివచ్చే వరకు ఈ దీపం వెలుగుతూ వుండాలని నా ఆకాంక్ష!

## 63

ప్రభూ! భ్రమరకీటకన్యాయం మాదిరిగా నా వీణకు కూడ నా విరహం యొక్క గాలి సోకింది. నేను రోజూ నీ గురించి పాడే విరహగీతాన్ని నా వీణకూడ నేర్చుకుంది. నేను పాడకుండానే అది ఆలాపన మొదలుపెడుతుంది. నేను ఆనందగీతాన్ని పాడుదామని యత్నిస్తాను. కాని నా వీణ మాత్రం విరహగీతికను నాకంటె ముందుగా ఆలాపన మొదలుపెడుతుంది. పీనపయోధరయైన గోపికలా నాముందు నిలిచి తన విరహాన్ని వ్యక్తీకరిస్తుంది. ప్రభూ! నేనేవిధంగా పాటపాడి వీణయొక్క విరహాన్ని అధికం చేయను? అందుకే వీణ మ్రోయింపకుండ గీతిపాడుతున్నాను. ప్రభూ! నన్ను కరుణించకపోయినా, నా వీణానాదాన్నయినా కరుణింపు.

## 64

ప్రభూ! నవరంగులతో నీ చిత్రాన్ని తయారు చేశాను. ఆ చిత్రంలో వున్న నీ సుందర రూప మింతింతని చెప్పలేను. వర్షాకాలంలో ఇంద్రధనుస్సు మాదిరిగా నాకానందాన్ని సమకూరుస్తూవుంది. స్వామి ముఖార విందాన్ని చక్కగా చిత్రించానని నా చెలి చెబుతున్నది. నీ చరణకమలములను చక్కగా చిత్రించానని నేను చెబు తున్నాను. అందుకనే నిలువుటద్దాన్ని తెచ్చి నీ ముందు

వుంచాను. నీవే పరిశీలించుకుని నిజం చెప్పమని ప్రార్థిస్తున్నాను ప్రభూ!

## 65

గ్రీష్మంలో పశుపక్ష్యాదులు నీరున్న దూరప్రదేశాలకు వెళ్ళి దాహం తీర్చుకుని తిరిగి వస్తుంటాయి. నాకు కూడ నీ విరహం అనే దాహం వేధిస్తూవుంది. అనేక దూర ప్రదేశాలకు వెళ్ళి తిరిగివస్తుంటాను. నీ దర్శన భాగ్యం కలుగుతుందేమోనని ఆశిస్తాను కాని అంతా శూన్యం.

నా హృదయంలోనే సుందరమైన సరస్సు గలదనీ, చల్లని తీయని మంచి తీర్థం గలదని నాకు తెలియదు. అచ్చటనే గోవులను మేపుతు నంతగోపాలుడవైన నీవు దివ్య నర్తనం జేస్తున్నావనే సంగతికూడ తెలుసుకోలేదు. ఎంతటి మూర్ఖత్వము!

## 66

సంధ్యాసమయంలో ఆలయంలో దీపంవెలిగించి నీ దివ్యదర్శనాన్ని కనులారగాంచి ఆనందించాలని నా కాంక్ష. అందులకు ఇంటివగ్గఱ నుండి త్వరగానే బయలుదేరాను. కాని దారిలో నాకుకొన్ని ఆటంకాలు, అభ్యంతరాలు కలిగినవి. ఆ ఆటంకాలు యెవరో కల్పించినవికావు. స్వయముగా కల్పించుకున్నవి.

సుందర ప్రకృతినిచూస్తూ చోద్యంగా నిలబడిపోయాను. దారిలో సెలయేటి బాలకుమారిలా పరుగులిడుతున్నది. విశాలమైన నేత్రాలతో జింకలు పరుగులిడు

తున్నవి. కోకిలల కుహూకుహూలు. చిలుకలపలుకులు, పచ్చని పచ్చిక బయళ్ళు, పువ్వులతలతో గూడిన వృక్షములు, నాకు కన్నులపండుగ జేసినవి. నేనట్లాగే నిలబడి ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూవున్నాను. ఇంతలో సంధ్యా సమయం-దీపారాధన సంగతి జ్ఞప్తికొచ్చింది. వెంటనే పరుగెత్తుకొని వచ్చాను జీవన ధర్మాన్ని, బాధ్యతలను గుర్తించడంలోనే శాంతి వుంది అనే సంగతి మఱచిపోయాను. అందుకే యీ విధంగా ఆలస్యమయింది. క్షమించు ప్రభూ.

## 67

నాలుగయిదు దినముల వయసుగల మేక పిల్లలు! తమ తల్లులతో అడవులలో కొండలలో సంచరింపలేవు కనుక యింటిదగ్గఱనే వుంటాయి సంధ్యాసమయంలో మేకల మంద యింటికి తిరిగివస్తుంటుంది. అట్టి సమయంలో పిల్లలు మందకు ఎదురేగి తమ తల్లులను గుర్తింపలేక, యితరమైన మేకల పొదుగులకెగబడి పాలుత్రావడానికి యత్నిస్తూ వుంటాయి. ఆ పిల్లలు తమవి కానందున తల్లి మేకలు ఆ పిల్లలను విదిలిస్తూవుంటాయి అవి మఱియొక తల్లి మేకల దగ్గఱకు పోయి పాలుత్రాగుటకు యత్నిస్తూవుంటాయి. అవి గూడ విదిలిస్తాయి. తుదకు గొల్లవాని సాయంతో తమ తల్లుల దగ్గఱకుబోయి, ఆనందముగా పొదుగును క్రుమ్మి క్రుమ్మి పాలుత్రావి యానందిస్తూ వుంటాయి.

ప్రభూ! అదే విధంగా అనంతమైన దేవతలలో నిన్ను గుర్తింపలేక అందరినీ నీవేయనుకొని అందరిచేత తిరస్కరింపబడుతున్నాను. గొల్లవాని సాయంకూడ నాకులేదు. కావున

నీ కొఱకు తపిస్తూ, యెదురుచూస్తున్న నన్ను నీవే వెదికి కొని మదిని హత్తుకొనవలెను. ప్రభూ! ఇంతకుదప్ప నిన్ను జేరుటకు మఱియొక మార్గము లేదుగదా!

## 68

కృష్ణ విరహంతో తపిస్తున్న వికసించిన ప్రతిపుష్పం దగ్గఱకు వెళ్ళి భ్రమరం మధురనాదంతో ప్రియాసందేశాన్ని వినిపించి. దివ్యమంత్రాన్ని ఉపదేశిస్తుంది. కృష్ణ విరహంతో తపిస్తున్న పుష్పం ఆ మధురగీతంతో శాంతి బొంది, దివ్య మంత్రాన్ని పఠిస్తూ ఆముష్మిక సద్గతిని బొంది ప్రకృతిలో అంతర్భూతమై పోతుంది. ప్రభూ! నేను గూడా విరహిణిని, మధురనాదంతో ప్రియాసందేశాన్ని వినిపించి మహామంత్రాన్ని ఉపదేశించే భ్రమరంలాంటి మహాత్ము డెవరైనా దొరికితే-అది యెంతటి అదృష్టం? ఎంతటి సౌభాగ్యం!

## 69

ప్రభూ! నేను బాటసారిగా పయనిస్తున్నాను. నదులు అడ్డు వచ్చినవి. అచ్చటి ప్రజలు "బాటసారీ! ఎక్కడికి వెళ్ళుతున్నావు?" అని అడిగారు. నేను నది కావల నున్న గ్రామానికని చెప్పాను. మైదానాలు అడ్డువచ్చినవి. అచ్చటి ప్రజలు ఎచ్చటికని ప్రశ్నించారు. మైదానాల కావల నున్న గ్రామానికని చెప్పాను. కొండలు అడ్డు వచ్చినవి. ఎచ్చటికని యచ్చటి కోయవారు ప్రశ్నించారు. కొండల కావలనున్న గ్రామానికని బదులు చెప్పాను ప్రభూ! ఎంతకాల మీ

విధంగా అబద్ధాలు కలుకను? నా గమ్యమెచ్చటికో నాకే తెలియదు నా గ్రామమేదో నాకే తెలియదు. ప్రభూ! నా గమ్యాన్ని. గ్రామాన్ని నీవై నా నిర్దేశించు.

# 70

చేతిలో తంబూరాను ధరించి నీ సుందర గీతాన్ని పాడుతూ వాడలు, వీధులు తిరుగుతున్నాను. కన్నీరోలుకుతున్నాను. అందరు నన్ను జూచి దయదలచి భిక్ష పెడుతున్నారు. నేను ఎవరి యింటిముందు నిలువక పోయినప్పటికీ, పిలిపి నాకు భిక్ష పెడుతున్నారు. వారికి నా కృతజ్ఞత. నా కెవరి భిక్షతోను అవసరం లేదనీ, ఎవరి భిక్షను నేను యాచించుటలేదని పాపం ఆ అమాయకులకు తెలియదు. నా వినయగీతంతో ఎవరిని యాచిస్తున్నానో, ఏమి యాచిస్తున్నానో అదే నాకు కావాలి. నీ భిక్షకోసమే నేనీ విధంగా ఊళ్ళు, పల్లెలు తిరుగుతున్నాను. ప్రభూ! నీ భిక్ష నాకు దొరుకునంత వరకు నేనీ విధంగానే శోకగీతంతో అనంత పృథ్విలో తిరుగుతూనే వుంటాను.

# 71

వర్షరుతు సమయంలో నదీ గమనం చాల విచిత్రంగా వుంటుంది. నర్తకి హర్షంతో నృత్యం జేసినట్లు బిలబిల ప్రవహిస్తుంది. వంపులు తిరిగి వాయ్యారాన్ని వొలుకబోస్తుంది. ఎత్తు కల్లోలను ఏకంచేసి యేకధాటిగా ముందుకు బోతుంది. సుడులు తిరుగుతూ,సుందరమైన యాకృతిని బొందుతుంది. తీరాలను మృదంగ ధ్వనులతో తియ్యని ముద్దులు బెట్టు

కుంటుంది. శరవేగంతో ముందుకు పోతుంది. సౌందర్య నిలయుడైన సముద్రనాథుడు నదీ దేవతకు చేయూతనిచ్చి తనలో చేర్చుకుంటాడు. అంతటితో నదీదేవత కోరిక ఫలించి ఆనంద నిలయుడైన సముద్రునిలో చేరి తన జీవితాన్ని అంతర్భాగం చేసుకుంటుంది. ప్రభూ! నాగమనం కూడ నదీగమనమువలె సాగిపోతూ వుంది. నిన్ను చేరుకోవాలని తీవ్రమైన కృషి జరుగుతూ వుంది. కాని నా స్వామివైన నీవు చేయూతనిచ్చి ఆదుకోవడానికి నదీ భర్తయైన సముద్రుని వంటి దయార్ద్రహృదయుడవు కావుగదా!

## 72

ఎడారి మైదానంలో ఒంటరిగా పయనించుటకు బయలుదేరాను. ఎడారిలో పయనింప వద్దనీ, దారిలో మంచినీరు దొరుకదనీ, అటుదియటుది హృదయం, వేయి ముక్కలవుతుందనీ, జనం చెబుతున్నారు. ప్రభూ! నా హృదయం వేదనతో వేయి ముక్కలగుటకంటె సౌభాగ్యం మరేముంది? నీచేత తిరస్కరింపబడిన నాకు అంతటి సౌభాగ్యమా? జీవితమంతా నిన్నంతో ప్రార్థించాను. నీ దయారసపు బిందువు ఒక్కటిగూడ నాపై బడలేదు. అందువలన యెవరు నివసింపని యెడారిలో జీవించాలని బయలుదేరాను నా హృదయం వేయి ప్రక్కలవుతుందని చెబుతున్నారు. ఒకవేళ ఆ విధంగా జరిగితే నాకు నీయందు నిజమైన భక్తి వున్నదో లేదో అప్పుడైనా పరిశీలింపు! బద్దలైన నా సహస్రహృదయ శకలాలను నీ మోహన మురళితో గొట్టి మ్రోయించి

చూడు! ప్రభూ! ఆ శకలాలన్నీ 'కృష్ణా' 'కృష్ణా' యని ప్రతిధ్వనిస్తూ వుంటవి, ఈ విరహిణిని యెందుకు తిరస్కరించితినా యని నీకు పశ్చాత్తాపంగలుగుతుంది. అప్పుడు పశ్చాత్తాపం చెందితే ప్రయోజనం యేముంటుంది?

## 73

ప్రభూ! నీ దర్శనభాగ్యం కొఱకు ఇన్నినాళ్ళు తపించాను. జీవితం మీాద విరక్తి గలుగుతోంది. బయట శ్రావణ మేఘాలు కుండలతో వర్షాన్ని గుమ్మరిస్తున్నవి. ఉఱుములు ప్రళయభీకరంగా గర్జిస్తున్నవి. మెఱుపులు పట్టపగలుగ, దివిటీలు పట్టినట్లుగా నా కుటీరాన్ని చేస్తున్నవి. ఈ సమయంలో వీణను మీాటుతు అంతిమగీతాన్ని పాడుతున్నాను. ప్రస్తుతం కనిపిస్తున్న ప్రకృతి మాదిరిగానే నా గీతాలాపన ప్రళయ భీకరంగా వుంది. మధ్యలో నా గీతం, నాగొంతు ఆగిపోతుందేమో! ప్రభూ! అప్పుడైనా యీ దీనురాలిని వీక్షించు! తెగిపోయిన నా వీణ తీగెలను చుట్టుకుపోయిన నా చేతి వ్రేళ్ళను సరిచెయ్యి! వెనుకకు వ్రాలియున్న నా శిరస్సును నీ యొడిలో జేర్చికొని, కటాక్షించు! చెదరిన కురులను విడివడిన పెదవులను సరిదిద్దు! చందన శీతలమైన నీ మృదుకరములతో నా శిర్షమును స్పృశించి నా చితిని నీ చేతులతో వెలిగించు ప్రభూ! ఇదే నా అంతిమ కోరిక!

## 74

ప్రభూ! ఈ సుందర ప్రభాత సమయంలో నీ పూజ చేయుటకు ఈ తోటలో వున్న ఆలయానికి వచ్చాను వసంత ఋతువును ఆనంద నిలయంగా కవులు వర్ణిస్తారు గాయకులు

కీర్తిస్తారు. కాని నాకు మాత్రం వసంత ప్రకృతి శోకమూర్తి వలె పొడగట్టుతూ వుంది. తోట ప్రక్కన వున్న సెలయేఱు నీ కొఱకు శోకగీతం పాడుతున్నట్లుగా వుంది. తరులంతా గుల్మములు కుసుమములను వికసించి, మకరందాన్ని ఒక్కొక్క బిందువును రాల్చుతున్నవి. అది చూస్తుంటే విరహిణులైన గోపికలు విరహంతో నీ కొఱకు కన్నీటి ధారలను రాల్చు తున్నట్లు స్ఫురిస్తున్నవి. పూదిన మావిగున్న విరహంతో చిన్నబోయి, తనకెందుకీ యలంకారమని ఒక్కొక్క పూవును నేలరాల్చు తున్నట్లున్నది. ఝుమ్మన్న తుమ్మెదలు, కుహూయని కోకిలలు, మావి గున్నతో పాటు తాముగూడ విలపిస్తున్నట్లు గోచరిస్తున్నది. పూలతలు వృక్షములను, వృక్షములు పూలతలను కౌగలించు కుని విలపిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఆశ్రమ ప్రాంగణంలో వున్న ఆడులేడి భీతిగొలిపే నయనాలతో నీకై దిగులు పడుతున్నట్లు తోస్తున్నది. ప్రభూ! ఒక్కమాటలో చెప్పాలంటే- సుందరమైన వసంతం నాకు శోకమూర్తిగా సాక్షాత్కరిస్తున్నది. అందఱు నీ కొఱకు విలపిస్తున్నారు. ప్రభూ! ఇంతటి నీ విధంగా వేధించడం నీకు తగునా? ఇంతటి వజ్ర కఠిన హృదయం నీకెక్కడిది?

## 75

ప్రభూ! దిగ్గంతాలు వెన్నెల పుచ్చపువ్వులా విరబూసింది. ప్రకృతి ఆనందధామంగా వెల్లివిరిసింది. అందుకే యీ నిశా సమయంలో ఈ నదీ తీరానికి వచ్చాను. పడవలో కూర్చుని పడవనడుపుతూ, నీ విరహ గీతాన్ని పాడాలని నా

కోరిక. నీవు దూరంగా అవతలి ఒడ్డున కడిమిచెట్టు క్రింద నిల్చొని, నా పాటకు తగిన లయను కూర్చుచు, మధుర మంజుల స్వనములతో నీవు మురళిని ప్రయోగింపాలని నా కోరిక. ఒకవేళ నీ మురళీనాద మాధుర్యంలో పరవశమై నేను నదీ జలాలలో మునిగిపోతే – అంతకంటే సుకృతం ఏముంటుంది? తీరాన్ని జేరుకుంటాను. ఆ సమయంలో నాలో జీవంగాని, ప్రాణంగాని వుండదు. ఆ సమయంలో నీవు నా ముఖ కమలాన్ని ఆవరించియున్న యలకలను నీ మోహన మురళితో తొలగించి. జ్యోత్స్నాప్రాయమైన నా నుదురును, శీర్షమును చందన శిశిరమైన కరములతో స్పృశించి యాశీర్వదించు! అంతే నా కోరిక!

## 76

ప్రభూ! సహస్రఫణులతో నాగేంద్రుడు నాగస్వరాన్ని వింటున్నట్లుగా, నీ మధుర మురళీనాదాన్ని నేనుగూడ మోర నెత్తి వింటున్నాను. వినిపించి వినిపించి మురళిని ఒక్కసారిగా ఆపివేశావు. నాగస్వరాన్ని వింటున్న సర్పం నాగస్వరాన్ని ఆపివేయగానే విరహాగ్నిని భరింపలేక పాట పాడుతున్న పాములవాడిని కాటువేయడానికి యత్నిస్తుంటుంది నీవుగూడ మురళిని పాడిపాడి ఆపివేయగా సర్పము మాదిరిగా విరహాగ్నిని భరింపలేకుండా వున్నాను. నిన్ను కసిదీరా కాటువేయడానికి నాకు శక్తిలేదు. అందుకని నా శిరస్సును నేలకు తాకించి వేయి వ్రక్కలుగా జేసుకుంటున్నాను. నీకు దయ గలిగినట్లయితే– వెంటనే మురళిని ప్రయోగించి నన్ను కనికర

రింపు! లేదా- నా పగిలిన శిరోశకలాలను ఒక్కటొక్కటిని ఏరగూర్చి చితిలో వెలిగించు!

## 77

ప్రభూ! చంద్రకాంతులు ప్రసరింపగానే కలువలు పులకరించి వికాసాన్ని సంతరించుకుంటాయి. ప్రభాతారుణ కాంతులు ప్రసరింపగానే కమలములు కాంతులీనుతు, తమ శతపత్రములను వికసింపజేసుకుని యర్కునికి యంజలి ఘటిస్తూవుంటవి. అట్లాగే నీ కరుణాదృష్టి ప్రసరింపగానే నేనుగూడ నవనవోన్మేష నౌతానేమోనని నా ఆకాంక్ష! కాని ప్రభూ! నిన్ను కేవలం స్మరిస్తూవుంటేనే నా హృదయం జ్వాలాతోరణంగా మారిపోయింది. రేపు నీవు నిజంగా వచ్చి కరుణించినట్లయితే- నేను భగ్గుమంటానో, భస్మమవుతానో తెలియదు. నీ ప్రేమను నేను భరింపగలనాయని నా ఆవేదన!

## 78

ప్రభూ! నీ భక్తులు వినయవంతులు, నమ్రమానసులైనప్పటికీ, అన్యాయాన్ని యెదిరించడానికి ఒక్కొక్కప్పుడు ఎంత గొప్పవారినైనయెదిరించి నిలబడడం లోకంలో చూస్తున్నాను. ఈ విధంగా నిలబడినవారిని జూచి యవతలి వారు ఆశ్చర్యం పడుతుంటారు. ఎవరిబలం జూచుకుని యీ విధంగా తమను ఎదిరిస్తున్నారని వారు నివ్వెరబోతారు. కొండంత నీ బలం జూచుకుని వారు ఆ విధంగా నిలబడినారని పాపం వారికి తెలియదు. నీ బలమంటే ధర్మబలం, న్యాయబలం ఆ బలం వున్నవారికి వారెంత బలహీనులైనా- ఎంత

బలాఢ్యులైనా యెదిరించడానికి వెనుకంజవేయరు. ప్రభూ! నేనెల్లప్పుడు అట్టి ధర్మమార్గాన్ని, న్యాయమార్గాన్ని పయనించేటట్లు ఆశీర్వదించు!

## 79

ప్రభూ! నేను కొండగుహలో కూర్చొని యేకాంత సంగీతం పాడుకుంటున్నాను. నాపాటకు కొండగుహ 'కృష్ణా' యని ప్రతిధ్వనిస్తున్నది. ప్రక్కనే ప్రవహిస్తున్న సెలయేరు నా పాటకు 'కృష్ణా'యని మృదంగధ్వని జేస్తున్నది. చెట్ల మీాదవున్న పక్షులు కిలకిలా రావములతో 'కృష్ణా'యని షహనాయి వాయిద్యము జేస్తున్నది. మయూరి త్రిభంగి నృత్యము జేస్తున్నది. ప్రభూ! ఇందఱు ఇన్ని విధములుగా నా పాటకు లయతాళములు కూరుస్తున్నా నీ వజ్రహృదయం కఱుగ దెందుకని? నీ కరుణ జలరాశితో నన్నభిషేకింప వెందుకని?

## 80

ప్రభూ! ఈ వసంతఋతువింత శోభావంతమగుటకు కారణము నీ యనంత ధారా ప్రసార మాధుర్యమేనని భావిస్తాను. నింగిని, పుడమిని రంగవల్లికలను నింపుచు నీవే మురళి నూదుచు నిలిచినట్లు భావిస్తాను. పచ్చని చిగుళ్ళు, విచ్చిన పువ్వులు, ఎగిరే పుప్పొడి, చిందే మకరందం, మందపవన వీచికలు, కోకిలల పాటలు, తుమ్మెదల నాట్యములతో ఏకాగ్రతతో నీ దివ్యమూర్తిని సాక్షాత్కరించుకుని పులకరించు చున్నదేమోనని భావిస్తాను. వసంతఋతువునకుగల ఏకా

గ్రతగాని, దివ్యసౌందర్యముగాని నాకు లేదు. అయినా నిన్ను సదమల భక్తితో వేడుకొనుచున్న చరణదాసిని. నీ దర్శన భాగ్యము ఆలస్యమయినా ముందుగా నాకు ఏకాగ్రతను, దివ్యసౌందర్యమును ప్రసాదింపు ప్రభూ!

# 81

సుదూర ప్రాంతమందుగల ఒక గ్రామానికి పయనిస్తున్నాను. నిర్జనమయిన ప్రదేశం, బాట సరిగా తెలియదు. ఒంటరిగా పయనిస్తున్నాను. ఒకచోట రెండుబాటలు కలిసిన కూడలి ఒకటి కనిపించింది. ఏదారిని పోవలెనోయని సందేహం గలిగింది. నా ప్రయాణాన్ని ఆపివేశాను. అచ్చటనున్న ఒక మఱ్ఱిచెట్టుక్రింద విశ్రమించాను ఎవరయిన బాటసారులు వచ్చినట్లయితే వారినడిగి తెలిసికొని పయనించాలని నా అభిప్రాయం. సాయంత్రం మవుతున్నది. బాటసారులెవరు రాలేదు. ముందుకు వెళ్ళే ధైర్యము లేక తిరుగు ప్రయాణం ప్రారంభించాను.

ఇంటికి వచ్చిన తరువాత నేనెంత పిఱికివాడినో అర్థం చేసుకున్నాను. ఉన్న రెండుబాటలలో ఒకబాటలో పయనించి నట్లయితే నా గమ్యమునకు చేరుకునేవాడిని. రెండవబాటలో పయనించినట్లయితే ఒకానొక గ్రామానికి చేరుకొనేవాడిని. నా గమ్యం అదికాదని తెలిసికొని, రాత్రికి అచ్చట విశ్రమించి మఱునాడు నా గమ్యానికి చేరుకునేవాడిని. అట్లుగాక యింటికి తిరిగివచ్చి అందఱిముందు అపహాస్యం పాలయ్యాను.

ప్రభూ! ఇంతకూ నిన్ను వేడుకునేదేమంటే - ఎల్లప్పుడు నేను ముందుకు - మరీ ముందుకు పయనించే ధైర్యాన్ని అనుగ్రహించు! దారితప్పిన నాగమ్యాన్ని జేరుకునే జ్ఞానాన్ని ప్రసాదించు! వెనుకకు తిరోగమించడం అనే దురదృష్టాన్ని యెప్పుడు కల్పించకు!

# 82

సుందరత్వం, సుగంధం అన్ని పుష్పాలకు వుండదు. కొన్నింటికి మాత్రమే వుంటుంది. మల్లెపువ్వుకు సుగంధం వుందిగాని సుందరమైన ఆకారంలేదు. అట్లాగే మందారానికి సుందరమైన ఆకారంవుంది. గాని సురుచిరమైన సుగంధంలేదు. సంపంగికి మత్తుగలిగించి మైమఱపించే శక్తివుంది గాని దానిని యలంకరించుకొనుటకు అనవ్యాపడతాం, కాని గులాబీ పుష్పానికి సుగంధం వుంది, సుందరమైన రూపంకూడ వుంది, దానిని మనం యెంతో గౌరవిస్తూ వుంటాం.

ప్రభూ! నీవు మానవుల్ని కూడ అదే విధంగా సృజించావు. విద్యను, వినయాన్ని నీవు కొద్దిమందికిమాత్రమే ప్రసాదస్తావు. లోకంలో విద్యవుంటే వినయం వుండదు. వినయంవుంటే విద్యవుండదు. నేను మాత్రం పై రెండు లక్షణాలు వున్నవారిని యనుకరించుటకు తగిన బుద్ధిని ప్రసాదించు!

## 83

రామప్ప గుడిలో ఎన్నో శిల్పకళాఖండాలు వున్నాయి. గుడి పై భాగంలో నిలబెట్టివున్న యెనిమిది శిలావిగ్రహాలు చెక్కబడి వున్నవి. ఆ అష్టమూర్తులు ప్రియునికోసం యెదురుచూస్తున్నట్లు విరహిణులుగా అద్భుతంగా చెక్కబడినవి. శిల్పి లౌకికమైన భావనతోగాక ఆధ్యాత్మిక భావంతో నీ కోసం యెదురుజూస్తున్నట్లు చెక్కబడినవని నా భావన. ఆ విరహిణులు దిగ్గంతాల అవల నున్న నిన్నాహ్వానిస్తున్నట్లు నాకనిపించింది. ఆనాడు నా కన్నీరు కాలువలయినవి, ప్రభువు దుఃఖితులైన యీ విరహిణులను ఓదార్పగూడదా అనిపించింది. మళ్ళీ ఈ మధ్యనే రామప్పగుడిని జూచుట తటస్థించింది. ఆ విగ్రహాలు ఆ విధంగానే-నా చిన్ననాడు జూచిన విధంగానే-నీ కోసం యెదురుచూస్తున్నవి. అనంత విషాదం వొలకబోస్తున్నవి. ప్రభూ! నీవెంత కఠినుడవు? రాత్రింబవళ్ళు ఎండలో-వానలో-మంచులో నీకోసం తపిస్తున్నవి. వాని పైన రవంత దయజూపగూడదా ప్రభూ? నాకేమైనా పుణ్యఫలం మిగిలివున్నట్లయితే — ఆ పుణ్యఫలాన్ని ఆ అష్టమూర్తులకు ధారపోస్తున్నాను. వానినైనా ఆశీర్వదించి ఆదరింపు ప్రభూ!

## 84

ఈ జగత్తు పాంచభౌతికమైన పదార్థాలతో నుద్భవించి, పాంచభౌతికమైన పదార్థాలతో కలిసిపోవునని

చెప్పినా, ఈ జగత్తును సత్యం-శివం-సుందరం అని మహాత్ములు అభివర్ణించారు. ప్రతివస్తువులో భగవంతుడు గలడని ప్రతివస్తువు శుభము కలిగించునదని, ప్రతివస్తువు సుందరమైనదని భావించుచున్నాను. నేను చేయు ప్రతిపని సత్యపూర్ణమైనదిగా నుండవలెననీ, నాకేగాక యితరులకు గూడ మేలుచేయునదిగా నుండవలెననీ, ప్రతిపనిలో శుచిత్వము, పరిశుభ్రము, కళాత్మకము తొణికిసలాడు చుండవలెనని యత్నించుచున్నాను, ఈనా ప్రయత్నములో సఫలమగుట నీ కరుణా కటాక్ష వీక్షణములు నున్నప్పుడే గదా! స్వామీ!

## 85

ప్రభూ! నీవు ప్రకృతికి అనంతసౌందర్యాన్ని ప్రసాదించావు. ఈ అపూర్వ సౌందర్యాన్ని ఆస్వాదించుకుని, అనుభవింపమనీ మానవులను సృజించావు. అయితే యీ ప్రకృతిలోగల సత్యం-శివం-సుందరాలను మానవులమైన మేము ఎంతవరకు ఆస్వాదిస్తున్నాము? మంచుతో కూడిన కొండలు, తారలతో నిండిన నీలాకాశం, పర్వతాల మీాద ప్రవహించే సెలయేళ్లు, అడవులు, నదులు. లోయలు, ఉభయసంధ్యలు అడుగడుగున సౌందర్యం వెల్లివిరిసేటట్లు, ఎప్పటికప్పుడు నూతనత్వం పొందేటట్లు సృజించావు.

ప్రభూ! మాలో చాలమంది నీ దివ్యప్రకృతిలో సంచరిస్తున్నా, ఆ ఆనందాన్ని అనుభవింపలేక ఇతర రాష త్రయాలతోనే కాలం గడిచిపోతువుంది. కాని నీవు సృజిం

చిన దివ్యసౌందర్యం యొక్క మూలకారణం తెలిసికొన లేకపోతున్నాం! ఈ అనంత ప్రకృతి నీ దివ్యమైన బాహ్య రూపమనీ తెలిసికొన్నవారు కొద్దిమంది మాత్రమే. అట్టి వారి సాంగత్యంలో నా జీవితం ధన్యమయ్యేటట్లు అనుగ్రహించు ప్రభూ!

# 86

ప్రభూ! జ్ఞానమూర్తులైన మానవులకంటె జ్ఞానము లేని పశుపక్ష్యాదులకు, జడరూపములకు విశాల భావము, పరోపకారనైపుణ్యము అధికంగా ప్రసాదించేవేమోనని నాకనిపిస్తున్నది. తరులతాగుల్మములు, పండ్లు, పూవులు, చల్లని నీడను జీవులకు ప్రసాదిస్తున్నవి. నదీనదములు, సెలయేళ్ళు, దూరదేశములు ప్రవహించి, జీవులకు జీవన దానము చేయుచున్నవి. పశువులు కృషి కర్మాదులకు సహకారము జేయుచున్నవి. సృష్టిలో ప్రతి వస్తువును పరోపకారార్థమై జీవించి, ఫలించి, అంతర్భూతమైపోతున్నవి. ఆ పరోపకారభావము విశాల, హృదయము మానవులమైన మాకు అధికంగా ప్రసాదింపకపోవడం మేముచేసిన దోష మేమి ప్రభూ!

# 87

ప్రభూ! నిర్జన ప్రదేశంలో నిర్వికారుడవైన నిన్ను ప్రార్థించాలని నిశ్చయించుకున్నాను. అడవులు, కొండలు దాటాను. మైదానాలు దాటి మరు భూమికి చేరుకున్నాను. ఒక కుటీరాన్ని నిర్మించుకున్నాను. కుటీరానికి ముందు ఒక

పందిరిని నిర్మించుకున్నాను. పందిరి క్రింద కూర్చుని నీ ధ్యానం చేస్తున్నాను. ఆ పందిరిమీదికి రోజు ఒక పక్షి వచ్చి వ్రాలు తుండేది. ఆ నిర్జన ప్రదేశంలో నా ధ్యానం బాగానే సాగు తున్నది. కాని, యేదో లోపం వున్నదని నా మనస్సుకు అప్పుడప్పుడు అనిపించేది.

ఒక రోజు ఒక పక్షి పందిరిమీదినుండి యీ విధంగా చెప్పింది. "నీ మనస్సు సరిగావుంటే నిర్జనమైన ఈ మరుభూమికి రానవసరంలేదు. నీ మనస్సుతో నీ యింటి దగ్గరనే ధ్యానింపవచ్చును. మానవహృదయం మందిరం లాంటిది. ప్రతిమానవునిలో భగవంతుని దర్శింపవచ్చును, మానవులతో కలిసియుండి, వారిసుఖదుఃఖాలలో పాలు పంచుకుని జీవులకు సహాయం చేయుటలోనే భక్తియొక్క సార్థకతయుంది" అని నాలోవున్న లోపం యేదో పక్షి చెప్పింది. తిరిగి జనసందోహంలో ప్రవేశించాను. పక్షి చెప్పినమార్గంలో నడవడానికి యత్నిస్తూవున్నాను. ప్రభూ! ఈ మార్గం సరియైనదే కదూ!

## 88

కాలంఅనంతమైనది. మానవుడు స్వల్పకాలంమాత్రం జీవిస్తాడు. కాని తాను అనంతుడనని భావిస్తాడు. ఆశలు, అహంకారంతో వర్తిస్తాడు. అధికారంకోసం విలపిస్తాడు. అంతా శాసించాలని అహరహం యత్నిస్తాడు. అంతా తన దిగా జేసుకోవాలని తాపత్రయం బడతాడు. ఎంతో కూడ బెడతాడు. జరామరణములు దాపురిస్తవి, ఒకనాడు గూటి

నుండి పక్షి యెగిరిపోతుంది. ఈ సత్యాన్ని మానవుడు లోకంలో జూస్తూనే వున్నాడు. కాని అవి తనకు వర్తింపవని భావిస్తున్నాడు. ప్రభూ! అట్టివారిలో నేనుగూడ ఒకవ్యక్తిని. మాయను తెలిసికొనే మనోజ్ఞమైన జ్ఞానాన్ని నాకు ప్రసాదించు ప్రభూ!

## 89

ప్రభూ! కూచిపూడివారు భామాకలాపం అనే నాటకాన్ని ప్రదర్శిస్తారు. ప్రేక్షకులకు తెల్లని తెరను ఒకటి అడ్డుగా కడతారు. గొల్లభామ వేషం ధరించిన వేషధారి ముఖాన్ని జూపడు. జడ కుప్పెలు మాత్రము తెరమీద కనిపిస్తవి. ప్రేక్షకుల ప్రశ్నల కన్నింటికి తెర లోపలినుంచి గొల్లభామ వేషధారి జవాబు చెబుతూ వుంటాడు. తెల్లవారు వఱకు యిదేతంతు వేషధారి ముఖం చూపకుండానే నాటకం సమాప్త మవుతుంది.

ప్రభూ! నీయొక్క విచిత్ర నాటకం కూడ అలానే వుంది. నీవు కనిపించవు. నీగుఱించి అందఱు చెప్పుకుంటూ వుంటారు. నిన్ను గుఱించి లోకం అనేక ప్రశ్న లడుగుతూ వుంటుంది. దానికి నీ తరఫున కొందఱు సమాధానం చెబుతూ వుంటారు. నీ గుఱించిన సందేహాలు - సమాధానాలతోనే జీవితాలు సమాప్తము చెందుతూ వుంటాయి. నీవు యేనాటికి తెర తీయవు. నిజరూపమును జూపింపవు ప్రభూ! నీ ఈ విచిత్ర నాటకం యెన్నటికి సమాప్త మవుతుంది?

## 90

ప్రభూ! సెలయేఱు గిరి శిఖరాల మీదనుండి చెంగు చెంగున గంతులేస్తూ తన యిష్టంవచ్చినట్లు పల్లపు భూములకు పరుగులెత్తుతుంది. చేప నీటిలో విలాసంగా నీదుతు తన స్వేచ్ఛను ప్రకటిస్తుంది. పక్షి ఆకాశంలో స్వేచ్ఛా విహారం చేస్తుంది. లేళ్ళు ఆనందంగా పరుగులెత్తుతూ, తమ విశాల నయనాలతో ప్రకృతిని వీక్షిస్తు వుంటాయి. కాని మానవుణ్ణయిన నాకు వానికున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవు. అనేక నియమ నిబంధనలతో అడ్డుగోడలమధ్య జీవిస్తున్నాను ఈ బానిస బంధనాలను, అడ్డుగోడలను మానవుడనైన నేనే నిర్మించుకున్నాను. కాలంతో పాటు పురోగమింపలేక నేను నిర్మించుకున్న అడ్డుగోడలను నిర్మూలింపలేక పాతాళుడ నవుతున్నాను. నాకు నేనే బంధనాలను నిర్మించుకున్నాను. ఇంక స్వేచ్ఛా విహారానికి అవకాశ మెక్కడ?

## 91

ప్రభూ! అనంత శిఖరాలను అందుకోవాలని నా తాపత్రయం లోకంలో తదాశయసిద్ధికొఱకు ఎంతో మంది నాశ్రయించాను. కాని వారందరు నావలె లతలవంటివారు. నాకు ఆశ్రయమిచ్చారేగాని అనంత శిఖరాలకు నన్ను అధిగమింపజేయలేదు. మధ్యలోనే నన్ను వదిలివేశారు.

ప్రభూ! ఇంక నిన్నాశ్రయించాను. నీవు మహావృక్షమువంటివాడవు. నీ దృఢమైన శాఖలద్వారా దశ దిశలను అనంత శిఖరాలను అందుకోగలను. ప్రభూ! మనోజ్ఞ

మైన చేయూతనిచ్చి నా ఆశయ సిద్ధికి అమృతత్వాన్ని ప్రసాదింపు! నా దివ్య వాంఛా పరిపూర్తికి నీవే శరణ్యుడవు నీవే చుక్కానివి. ఆదరింపు!

# 92

నిర్జనమైన యేకాంత ప్రదేశాన్ని జేరుకున్నాను. అచ్చట సుందరమైన సరస్సు ఒకటుంది. సరస్సునిండ కలువలు, తామరలు, మనోజ్ఞంగా వికసించి యున్నవి. ప్రభూ! నీ పూజకొఱకు కలువలను, తామరలను త్రెంపుదామని సరస్సులోనికి ప్రవేశించాను. ఒక తామరపూవు యిలా అంది: "ఓ బాటసారీ! స్వామి పూజకొఱకు మమ్మల్ని త్రెంపాలనుకుంటున్నావు. ప్రాణంలేని మమ్మల్ని ప్రభువు ఎలా స్వీకరిస్తాడు? స్వామి యొల్లప్పుడు సౌందర్యాన్ని సరసమైన భక్తిని వాంఛిస్తాడు. మాలో సౌందర్యం వుంది. నీలో సరసమైన భక్తివుంది. భక్తి, సౌందర్యం యెక్కడవుంటుందో భగవంతుడే దిగివస్తాడు. ఇచ్చట కూర్చుని భగవంతుని ప్రార్థింపు" అని తామరపూవు చెప్పింది. తామరపూవు చెప్పిన మాట నాకు సత్యమని తోచింది. అందుకే ఈ సరస్సు ప్రక్కన పద్మాసనం వేసుకుని ధ్యానముద్రలో వున్నాను. అనంతమైన శాంతి లభిస్తూవుంది.

# 93

ఒకసారి తాటిచెట్టు తన జీవన వృత్తాంతాన్ని యీ విధంగా చెప్పింది. విశ్వవిభుడు తన్ను సృష్టిస్తూ - "తాటి

చెట్టూ! నిన్ను వికారంగా సృజిస్తున్నాను. అయినా – నీకు రెండువరాలు ఇస్తున్నాను. కోరుకోనుమని, ఆజ్ఞాపించాడు. నేను 'సరే' నని రెండు వరాలు కోరుకున్నాను. నన్ను అన్ని వృక్షములకంటె పొడవుగా సృజింపమని ఒకటి నా జీవన సర్వస్వం బీదలకుపయోగపడాలని రెండవ వరం కోరుకున్నాను" అని చెప్పింది.

అది విని నేను "ఓ తాటిచెట్టూ! నీ జీవన సర్వస్వం బీదలకుపయోగపడుతున్న సంగతులు నిజమే అది నాకు గూడ తెలియును. మరి నీవు పొడవుగా సృజింపుమని యెందుకు కోరుకున్నావ"ని ప్రశ్నించాను.

అందుకు తాటిచెట్టు – "ఓ వెఱ్ఱి మానవుడా! నీకు ఆమాత్రం కూడ తెలియదా ప్రభువు స్వర్గధామంనుండి దిగివచ్చినపుడు అందఱికంటె ముందుగ స్వామిని దర్శించాలని నా ప్రగాఢమైన వాంఛసుమా!" అని బదులు చెప్పింది.

అది విని నేను – "ఓ తాటిచెట్టూ! నీ వింత మంచి దానవుకదా! నీ నుండి వచ్చిన కల్లును త్రాగి జనులందఱు చెడిపోతున్నారు ముఖ్యంగా బీదలు" అని పలికాను.

అదివిని తాటిచెట్టు – "ఓ వెఱ్ఱిమానవుడా! అది కల్లుగాదు, నా దుఃఖాశ్రువులు, ప్రభువు రాకకోసం విరహంతో నేను తోడికిన కన్నీరు. కన్నీటిని యెవరైనా త్రాగవచ్చునా? దుఃఖాశ్రువులను త్రాగితే మానవులకు వికారం గలుగక యేమి గలుగుతుంది? బీదలు నా కన్నీరు త్రాగుతూవుంటే వలదని వారింపకుండవున్న మీలాంటి వారికే ఆ

పాపం! ఆ బీదలది కాదు!" అని చీవాట్లు పెట్టింది. సిగ్గుతోను, అవమానంతోను ఆ మాటలువిని క్రుంగిపోయాను.

ప్రభూ! నాకు గూడ ఆ టివంటి కుక్క ఆత్మజ్ఞానాన్ని ప్రసాదింపు!

# 94

ప్రభూ! ఒకప్పుడు కలహాంతరిత నాయికవలె ప్రవర్తించి నిన్ను విడిచి దూరంగా పయనించాను. జేగరమ్మందువని భ్రమించాను, నా భావన తప్పని గ్రహించాను.

విశ్వ విభుడవైన నీకు ఎవరి అవసరముతోను పనిలేదని, నీ వెవరినుండి యేమీ యాచింపవనీ అర్థం జేసుకున్నాను.

నా జీవన భర్తవైన నీకు నేను జేసిన అపచారాన్ని, నా అహంభావాన్ని క్షమింపు! నన్ను స్వాధీనపతికగా జేయకపోయినా ఖండిత నాయికగా జేసి తిరస్కరింపకు, ప్రస్తుతం నీ కొరకు నిర్మలిన చిత్తంతో వాసక సజ్జికనాయికవలె యెదురు చూస్తున్నాను.

# 95

తెల్లవారులు వర్షంకురిసి ఆగిపోయింది. తెల్లవారింది. చెట్ల ఆకులనుండి ఒక్కొక్క నీటిబొట్టు రాలుతూనే వున్నవి అవి బాలభానుని బంగారు కిరణాలలో తళతళ మెరుస్తున్నాయి. అట్లాగే నేను గూడ రాత్రంతా నీ కోసం విరహంతో మేల్కొని కన్నీరు వొలికాను. ఇప్పటికీ నా రెండు

కన్నులనుండి ఒక్కొక్క భాష్ప బిందువు రాలుతూనే వున్నాయి. సంతోషమనేది ఒక్కసారిగా తరంగము మాదిరిగా ప్రకటితమై అంతరిస్తుంది. కాని దుఃఖమనేది అలా కాదు. ఎంతో కాలం అది ప్రకటిత మవుతూనే వుంటుంది. కొలిమిలో కాలిన యినుపముక్క చాలసేపటి వఱకు చల్లారదు. విరహాగ్ని కూడ ఒక్కసారిగా చల్లారదు. దీర్ఘకాలం అది ప్రకటిత మవుతూనే వుంటుంది.

ప్రభూ! ఈ నా విరహాగ్నిలో కూడ మధురమైన చల్లదనం, తియ్యదనం వుంది. అది నాకు ప్రసాదించావు. ప్రభూ! యుగయుగాలు ఆ మాధుర్యంలో మునిగి తేలుతు విరహిణిగానే వుండడానికి యత్నిస్తాను.

## 96

ప్రభూ! నేను నిన్ను ఇంతగా రమ్మని వేడుకుంటున్నాను ఒకవేళ నీవు వచ్చినట్లయితే నేనే విధంగా ప్రవర్తిస్తానోగదా! ఆ విషయం భావిస్తుంటే నా హృదయం ఝల్లుమంటున్నది. నీ అనంత విశ్వరూపము ముందు నేను నిలబడగలనా? మాటాడగలనా? అని నాకు భయము కలుగుతున్నది.

అర్జునునకు నీవిశ్వరూపమును జూపుటకు దివ్యచక్షువు లిచ్చినట్లు నాకు కూడ అట్టి దివ్యచక్షువు లిచ్చెదవా ప్రభూ? నేను అట్టి దివ్య దర్శనమునుగాని, దివ్యచక్షువులుగాని వాంఛించుట లేదు. నాకు జీవన్ముక్తిని కటాక్షించి నన్ను నీలో కలుపుకో!

# 97

ప్రభూ! లోకంలో మంచివాళ్ళకే ఆపదలు చుట్టుముట్టుతుంటాయి. కఠిన పరీక్షలు ఎదురవుతుంటాయి. వారు వాటినన్నింటిని సహించి, ధైర్యంగా ఆదర్శాలను నిలబెట్టుకుంటూ వుంటారు.

మామిడి చెట్టు ఎండలో, వానలో తపిస్తూ తియ్యని పండ్లను, చల్లని నీడను లోకానికి ప్రసాదిస్తూ వుంటుంది. రాళ్ళ దెబ్బలతో కొట్టిన వరికి కూడ మధురఫలాలను అందిస్తూ పరోపకార సేవాధర్మాన్ని పాలిస్తూ వుంటుంది.

ప్రభూ! నాకు కూడ పరోపకార సేవాధర్మమనే మహా మంత్రాన్ని యుపదేశించి ఆదర్శ మానవునిగా జీవించే ఆత్మబలాన్ని ప్రసాదింపు ప్రభూ!

# 98

ప్రభూ! దివ్యక్షేత్రానికి దివ్యమార్గం కనిపిస్తూనే వుంది కాని ప్రభూ! అది కంటకావృతమైనది. ఎన్నో అఘాతాలు, అడ్డుగోడలు ఎదురవుతున్నాయి కన్నీరు తొణకవలసి వస్తున్నది. కష్టాలు, ఎదుర్కొనవలసి వస్తున్నది. పర్వత లోయల్లో పయనించవలసి వస్తున్నది. చివఱకు దేహాన్ని, ప్రాణాలను, బలిదానం చేయవలసి వస్తున్నది

ప్రభూ! ఆ మార్గంలో పయనించాలనుకుంటున్న నాకు ఆత్మబలం లేక అక్కడక్కడ ఆగిపోతున్నాను. పిరికినై వెనుదిరిగి పోవాలనుకుంటున్నాను. నాలోవున్న యీ జడిమను, నిస్తేజాన్ని నివారింపు! నీ దివ్యక్షేత్రాన్ని జేరుకునే

దివ్యశక్తిని ప్రసాదింపు! అంతిమ లక్ష్యాన్ని జేరుకునే ఆత్మ: శక్తిని అందింపు!

# 99

ప్రభూ! పంజరంలో రామచిలుకవలె నేనీ ప్రపంచములో బంధింపబడివున్నాను. నీవు నాకు ఆత్మనిచ్చావుగాని, దివ్యమైన యనుభూతుల నందుకోలేక బోతున్నాను. పదములనిచ్చావుగాని, ఈ యనంత పృథ్వని తిరుగలేకపోతున్నాను. కన్నులిచ్చావుగాని నీయపూర్వసృష్టిని తిలకించలేక బోతున్నాను మనసు నిచ్చావుగాని మధుర కల్పనలను జేయలేకపోతున్నాను. అడుగడుగున క్షణక్షణము నీ విచిత్ర లీలా విలాస సుందరము జరిగిపోతూనే వుంది. నేను మాత్రం గమనింపలేకపోతున్నాను.

నీవు ఆత్మనిచ్చినా అమరత్వాన్ని అందుకోలేక పోతున్నాను. పదములిచ్చినా కుంటివానిలా కుమిలిపోతున్నాను. కనులిచ్చినా కబోదలా వున్నాను మనసునిచ్చినా మతిలేని వానివలె వున్నాను.

ప్రభూ! ఇది నీ శాపమో! నా పాపమో! ప్రస్తుత పరిస్థితిని పరిహరించి, పావనమార్గాన్ని పయనించుటకు దృఢమైన శక్తిని, బుద్ధినీ ప్రసాదింపు!

# 100

ప్రభూ! చిన్నతనంలో నేనెన్నో మధురకల్పనలు జేసుకున్నాను. ఎన్నో ఆకాశహార్మ్యాలు నిర్మించుకున్నాను. కాని ఒక్కదానినిగూడ నిజం చేసుకోలేకపోయాను.

అనంత సాహిత్యాన్ని ఆత్మగతం జేసుకుందామను కున్నాను. నదీదేవతలా అనంత జీవకోటికి ప్రాణదానం జేయాలనుకున్నాను అన్యాయాలను, అక్రమాలను ఎదిరించి మానవ మహోదయానికి మధురగీతం పాడాలనుకున్నాను. కాని నేనేమీ సాధింపలేకపోయాను. వ్యర్థునిలా జీవితం గడిపాను.

ప్రభూ! నీకుగాని, యీ అనంత సృష్టికిగాని, జీవుల సహాయంగాని, అవసరంగానిలేదు. ఎంతటివ్యక్తి మరణించినా కాలం చింతించదు. ఎవరులేకపోయినా యేదీ ఆగదు. నిజానికి నేను ఏదో సాధిద్దామనీ, యెవరినో ఉద్ధరిద్దామనీ భావించడం ఎంతటి తెలివితక్కువ! నన్ను నేను ఉద్ధరించుకుంటేనే అదే పదివేలు!

## 101

హంస గానం జేస్తూ మరణిస్తుందని లోకప్రతీతి. నేను గూడ యీ చరమదశలో హంసగానం చేస్తున్నాను. భావానికి తగిన పదజాలంగాని, పాటకుతగిన లయతాళంగాని పొసగడంలేదు. హంస అడుగులు వేసినట్లుగా ఉండి ఉండి ఒక పదము, ఉండియుండి ఒక రాగము వెలువడుతున్నవి. పదములను కలుపుకుంటు, రాగమును కుదుపుకుంటు స్ఫురింపజేసుకున్నవారికి నా గీతం, నా రాగం అర్థమవుతుంది.

ప్రభూ! లోకులకు అర్థముగాకపోయినా నీ గుఱించి పాడుతున్న యీ గీతం, యీరాగం నీకు బాగా అర్థమయ్యేవుంటుంది. ఈ చరమదశలో గూడ నీవు నా స్మృతిపథంలో

మొదలడానికి కారణం - నేను గీతం - సంగీతం - నేర్చుకోవడమే కారణమనుకుంటున్నాను. అట్టి సాహిత్య సరస్వతికి, సంగీత సరస్వతికి పదివేల నమస్కృతులు.

## 102

ప్రభూ! నా జీవితమంతా చుక్కవలె ఆకాశంలో, పక్షివలె పర్వత శిఖరాగ్రాలమీద విహరించుటకు యత్నించాను. దుఃఖానికి దూరంగా ఆనందంతో నిన్ను జేరుకోవాలని యత్నించాను. కాని నీ దర్శనభాగ్యం నాకు లభింపలేదు.

ప్రభూ! నీవు గుడిగోపురాలమీద గాక, గుడివునాది రాయిలో వున్నావని యిప్పుడు తెలిసికొన్నాను. నేను చుక్కలా ఆకాశంలో పక్షిలా శిఖరాగ్రాలమీదగాక భూమిమీద వున్నట్లయితే జీవకోటితో ఆత్మీయత ఏర్పడివుండేది. ఆనందంతో, అలసత్వంతో గాక, వేదనతో, దుఃఖంతో నిన్ను ప్రార్థించి వున్నట్లయితే ఎప్పుడో నీ దర్శనభాగ్యం అయివుండేది. ఇప్పటికైనా నా అదృష్టం! ఈనాటికైనా యీ జ్ఞానదీపాన్ని నా మనోమందిరంలో ప్రకాశింపజేశావు.

## 103

నదీప్రవాహంలో ఒక పడవ పయనిస్తూవుంది. పడవలో ప్రయాణికులెవరు లేరు అంతేగాదు, పడవ నడిపేవారుగూడ లేరు. చుక్కానిగాని, తెరచాపగాని లేదు. ప్రవాహాన్ని యనుసరించి పడవ ముందుకు పోతూంది. నావికుడు లేని ఈ పడవ ఏమూలకు జేరుకుంటుందో, ఏ సుడిగుండంలో మునిగిపోతుందో ఎవరికీ తెలియదు. నా జీవనయాత్రగూడ ఆ పడవ మాదిరిగానే వుంది.

ప్రభూ! నీకోసం విరహంతో బయలుదేరిపోతున్నాను. నిన్ను జేరుకుంటానో లేదో తెలియదు. ప్రభూ! గమ్యంలేని నా జీవననౌకకు కర్ణధారుడవై గమ్యానికి జేర్చి కటాక్షించవు!

## 104

ప్రభూ! నీవెక్కడెక్కడో వున్నావని అంతటా వెదికాను. నీ శుభకరమైన యాశీర్వాదాన్ని పొందడానికి యెచ్చటెచ్చటికో పరుగునించి వచ్చాను ప్రభూ! నీవు అణువణువునా- సృష్టిలోని ప్రతివస్తువులోను నిండివున్నావని తెలిసికోనలేకపోయాను సృష్టంతా నీ ఓంకారనాదం వినబడుతోందనీ, నీ అభయహస్తం యీ అనంతవిశ్వాన్ని ఆవరించియున్నదని తెలిసికోనలేకపోయాను. ఈ విశాలవిశ్వం నీ హృదయమందిరమనీ, మేమంత నీ యాటబొమ్మలమనీ యిప్పుడు తెలిసికొన్నాను. ఆటబొమ్మల విలువయెంతో అది గూడ తెలిసికున్నాను.

ప్రభూ! ఈ విధంగా తెలిసికోవడం గూడ నీ యనుగ్రహమనే వరప్రసాదమే గదా!

## 105

ప్రభూ! కల్లాకపటంలేనివారికే నీహృదయంలో స్థానమని పెద్దలు చెబుతూవుంటారు. కల్లాకపటంతోనే నేను చిరకాలం కాకివలె జీవించాను. స్వార్థంకోసం - స్వసుఖంకోసం చేయరానిపనులు చేశాను. నావంటిఖలుడు లోకంలోలేడంటే ఆశ్చర్యం పొందనవసరంలేదు.

ప్రభూ! కల్లాకపటం లేనివారు కలుషాత్ములుగానుండరు. వారికి నీ చరణ సన్నిధానం తప్పదు. నిజానికి

నావంటి కల్లాకపటం గలవారినే నీవు కాపాడవలసి వుంది. దుర్మార్గాన్ని నివర్తింపజేసి, సన్మార్గపథగాములుగా సత్కారుణ జూపవలసివుంది.

ప్రభూ! సముద్రపజలాల మీద కురిసిన వర్షంవలన లాభమేమి వుంటుంది? ఎండిపోతున్న పంటపైరుమీద కురిసిన వర్షంవలన ప్రయోజనం సమకూరుతుంది. నిజానికి నీవు నావంటి కల్మష హృదయులనే కనికరించి దారి మలపవలసి వుంది ప్రభూ!

## 106

ప్రభూ! నీవు మానవసముదాయమునకెంత దూరంగా వుంటున్నా మానవమనోమందిరాలే నీకు నిజమైన దేవాలయాలు. అనంత లోకాల్లో నిన్ను నిల్పుకొని స్వర్ణ విహంగములమాదిరిగా మేముగూడ నీకొఱకు ఎగిరివస్తున్నాము. నీలాకాశంలో, సూర్యచంద్ర తారలలో, ఉభయ సంధ్యలలో గగనాంచలాలలో, మేఘమాలికలలో, పర్వత శిఖరాలలో, గుడిగోపురాలలో, ప్రతియణువులో నిన్ను నిల్పి నీ కొఱకు తపిస్తున్నాము.

ప్రభూ! మానవమనోమందిరం లేకపోతే నీకు స్థానం యెచ్చట? సువర్ణ సుందరరూపకల్పనమానవహృదయంగాక మరే హృదయం చేయగలదు?

ప్రభూ! అందుకే మానవులమైన మాపై ప్రత్యేకాభిమానాన్ని ప్రదర్శించు! సంకుచితత్వంనుండి, విశాలమైన ప్రేమభావాలవైపు మమ్మల్ని పయనింపజెయ్యి. మానవతా విలువలను తెలిసికొనేటట్లు మమ్మల్ని మళ్ళీ మళ్ళీ

## 107

జలతరంగిణి వాయిద్యమనేది ఒకటివుంది. పింగాణి గిన్నెలనిండ నీరుబోసి, రెండు చిన్నచిన్న పుల్లలు పట్టుకొని, నీటితోవున్న ఆ పింగాణి గిన్నెలమీద కొడుతు ఒక విచిత్రమైన వాయిద్యాన్ని సృష్టిస్తారు. పుల్లలతో గట్టిగా కొడితే పింగాణి గిన్నెలు బ్రద్దలవుతాయి. అతి సుకుమారంగా ఆ వాయిద్యం నిర్వహింపబడుతుంది.

నా హృదయ తరంగాలను నీ కోఱకు ఆవిధంగానే మధురంగా, సుకుమారంగా ధ్వనిస్తున్నాను. గట్టిగా ధ్వనిస్తే హృదయం పగిలిపోతుంది. అందుకనే-చెట్లఆకుల నుండి హిమబిందువులు కొలనులో జారిపడితే-ఎంతటి సుకుమారమైన శబ్దము,నీటి కదిలిక గలుగుతుందో, అంతటి సుకుమారంగా, నిశ్చలంగా నా హృదయతరంగాలను ధ్వనిస్తున్నాను దూరంగా వుంటే నీకు వినబడవేమో! అందుకనే నా సమీపానికి వచ్చి, నా హృదయ తరంగాలలో అభిషిక్తుడవు కావలసిందని వేడుకుంటున్నాను ప్రభూ!

## 108

ప్రభూ! అఖిల విశ్వానికి ఆత్మబంధువైన నీకు ఆత్మనమస్కారం జేస్తున్నాను. నీ గుఱించినేను కోటికోటి కల్పనలు గావించుకున్నాను. వాటిలో కొన్నిమాత్రమే యివి. ఈ నా మధురహృదయ తరంగాలు నీ చరణ కమలాలను చుంబించాలని నా ఆవేదన! ఆ విధంగా జరిగితే ప్రభూ! నేనెంత ధన్యుణ్ణి!

Acc NO. 12097



# 109

ప్రభూ! వర్షజలధారలు గిరిశిఖరములనుండి మృదంగ ధ్వనులతో నేలకు ప్రవహించినట్లు నేను గూడ నీ విరహ శోకంతో కన్నీటి జాలులను ప్రవహింపజేస్తున్నాను. వర్షర్తువు నల్లని మబ్బులనే మేనిముసుగును కప్పుకున్నట్లు నేను గూడ నీలి వస్త్రమును ముసుగిడి నా దుఃఖావస్థను ప్రకటిస్తున్నాను. కలువలు పగళ్ళు, కమలములు రాత్రులు, ముకుళించుకున్నట్లు నేనుగూడ నిన్ను తప్ప యితరులను జూడనని ప్రతినగైకొని నీకు అంజలి ఘటిస్తున్నాను. వసంతలో కోకిల పాడినట్లు నీ మధురగీతం ఆలపిస్తున్నాను ప్రభూ! నీ యొక్క విరహమనే నిష్ఠుర వ్యాధితో తపిస్తున్నాను. నీ దర్శన భాగ్యమనే మహౌషధమునిచ్చి నాయీ వ్యాధిని నివారించుటకు యత్నింపు ప్రభూ!

# 110

ప్రభూ! నీ సుందరమైన దర్శన భాగ్యంకొఱకు ఎదురు చూస్తున్నాను. నాకు పెను నిద్దురరాక మునుపే నా స్వర్ణ స్వప్నాన్ని ఫలించజేయి! జరామరణములు వాకిలి ముందునిలిచి నాకొఱ కెదురు జూస్తున్నవి. నీ మధుర వీక్షణములను, ప్రీతి కౌగిలిని పొందువఱకు ఆగమని వానికి జెప్పుతున్నాను.

ప్రభూ! ఎంతకాలమిటుల నా జరామృత్యువులను ఆపగలను? నీ దయారసపూర్ణమైన శుభాశీస్సులను శీఘ్రముగా నాపై అనుగ్రహింపు! నా స్వర్ణ స్వప్నాన్ని ఫలింపజేసి కటాక్షింపు.